www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా...

బుధవారం 20 - 8 - 2025 సంపుటి : 1 సంచిక : 44 పేజీలు : 12 వెల : 5/- తెలంగాణ/ఆంధ్రప్రదేశ్



డా॥ కాచం సత్యనారాయణ CMD

## జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి



ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదు
తమ విజ్ఞప్తులను
పరిగణనలోకి తీసుకోలేదు
హైకోర్టులో కేసీఆర్ పిటిషన్..

2లో...

## 40 అంతస్తులంత జంబో రాకెట్ నిర్మిస్తున్నాం

- ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయి
- త్వరలో వీటి సంఖ్య మూడు నాలుగు రెట్లు పెరగనుంది
- ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్
- ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం...

2లో...

### మార్వాడీ హటావో నినాదంతో..

# దద్దరిల్లిన ఎల్బీనగర్



తెలంగాణ వ్యాపారస్తుల ఆధ్వర్యంలో నిరసనలు - ఏ ఒక్క మార్వాడీని వదిలిపెట్టం
రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్నారు - మార్వాడీలు తమ వ్యాపారాలను పట్టణం నుంచి
పల్లె వరకు విస్తరించారు - దీంతో వివిధ కులవృత్తులు , చిరు వ్యాపారాలు నిర్వీర్యం అయిపోతున్నాయి
తెలంగాణ సంస్కృతినీ కూడా విధ్వంసం చేస్తున్నారు - యావత్తు తెలంగాణ వ్యాపారస్తులు మరో ఉద్యమానికి
సిద్ధం కావాలి - కొంతమంది వైశ్య నాయకులు వైశ్య సమాజాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారు- రాష్ట్ర ప్రభుత్వం
మేల్కొని మార్వాడీల వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి - వైశ్య వికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ



విశ్వంభర, హైద్రాబాద్ : గుజరాతీ, రాజస్థానీ మార్వాడీ వ్యాపారి హటావో.. తెలంగాణ వ్యాపారి బచావో., అనే నినాదంతో వైశ్య వికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎల్బీనగర్ లో శ్రీకాంతాచారి, జగ్జీవన్ రామ్, అంబేడ్కర్ విగ్రహాల కూడలి నుండి ఎల్బీనగర్ చౌరస్తా వరకు స్థానిక వ్యాపారులు ర్యాలీ తో పాటు తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా డా. కాచం మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమం తరువాత మరోసారి యావత్తు తెలంగాణ వ్యాపారస్తులు మరో ఉద్యమానికి సిద్ధం కావాలని డా. కాచం పిలుపునిచ్చారు. మార్వాడీలు తమ వ్యాపారాలను పట్టణం నుంచి పల్లె వరకు విస్తరించి రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.



అలాగే తెలంగాణ సంస్కృతినీ కూడా విధ్వంసం చేస్తున్నారని మండిపడ్డారు. దీనితో తెలంగాణ లోని విశ్వ బ్రాహ్మణులు , చేనేత కార్మికులతో పాటు వివిధ కులవృత్తులు , చిరు వ్యాపారాలు నిర్వీర్యం అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థి తి ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్టంలో కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారి మనుగడ ప్రశ్నార్ధకం అవుతుందన్నారు. మార్వాడీలు తమ వ్యాపారాల్లో ఎక్కడ కూడ స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదన్నారు. ఈ ప్రాంత వ్యాపారాలపై మార్వాడీలు తమ ఉక్కు పాదం మోపుతూ అజమాయిషీ చెలాయిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేలుకొని మార్వాడీల వ్యాపారాలకు అడ్డుకట్ట వేయక పోతే రానున్న రోజుల్లో ఈఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వైశ్య వికాస వేదిక చైర్మన్ డా. కాచం సత్యనారాయణ గుప్త పేర్కొన్నారు. ఒక జాతీయ పార్టీలోని ఉన్న కొంతమంది వైశ్య నాయకులు తమరాజకీయ లబ్ది కోసంవైశ్య సమాజాన్ని చీల్చే ప్రయ త్నం చేస్తున్నారని మండి పడ్డారు.ఈ ప్రయత్నాన్ని ఆపకపోతే ఆనాయకులకు తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.వైశ్య వికాసవేదిక ఎల్లప్పుడూ పేదవైశ్యులకు అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వ కర్మ సంఘ నాయకులు పాండురంగ చారి,సల్వాచారి,రామాచారి, యాదవ సంఘం నాయకు రాలు ఉపేంద్ర యాదవ్ , తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్ , టిఎఫ్టి యూ నాయకులూ ఉప్పల శ్రవణ్ గుప్త , వైశ్య వికాస వేదిక ప్రతినిధులు నంగునూరు రమేష్, కాసం సాయి, కొత్త రవి గుప్త , కూర రమేష్ , నిఖిల్ గుప్త, కొదుమూరి దయాకర్ రావు, సాంబశివ గౌడ్, వీరేందర్, వంగవీటి శ్రీనివాస్, తేలుకుంట్ల రాంబాబు, శ్రీనివాస్, శ్రీధర్, మహేష్ , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



### ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు

## పూర్తి చేయాలి



- అన్ని నియోజకవర్గాలకు ప్రాతినిధ్యం ఉండాలి
- గత ప్రభుత్వంలో బడ్జెట్ కేటాయింపులు లేకుండానే పనులకు అనుమతులు
- ప్రారంభించి వెళ్లిపోయారు..నిధుల కొరతతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి
- క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో
- కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు..

2లో...

### తెలుగు రాష్ట్రాల నేతలంతా

## కలిసి రావాలి



- ఉప రాష్ట్రపతి ఎన్నికకు చంద్రబాబు, కేసీఆర్ సహకరించాలి
- అన్ని పార్టీలు.. జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి
- సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు
- న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు
- ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు
- నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు
- ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి
- రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోంది
- ఇండియా కూటమి నేతలు చెబితే.. కేసీఆర్‌ను కలుస్తా
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో...



### విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా

## జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి

- పేరును ఖరారు చేసిన జాతీయస్థాయిలో విపక్ష కూటమి..
- ప్రకటించిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో సుదర్శన్ రెడ్డి ఒకరు
- ఆంధ్రప్రదేశ్, గౌహతిల హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలు...

2లో...

### మెరుగుపర్చడం, క్రమబద్ధీకరించడమే లక్ష్యం




2లో...

- ఎన్నికల వ్యవస్థ బలోపేతానికి ఆర్నెల్లలో 28 రకాల చర్యలు
- బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కీలక సంస్కరణ
- కీలక ప్రకటన చేసిన ఈసీ...

## తెలంగాణలోని ప్రాజెక్టులకు జలకళ..

### శ్రీరాంసాగర్ 38 గేట్లు, నాగార్జున సాగర్ 26గేట్లు ఎత్తి నీటి విడుదల

### భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:**

భారీ వర్షాలకు తెలంగాణలోని జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు భారీగా వరద వచ్చి చేరుతోంది. నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 1,45,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండగా 38 ప్రధాన గేట్లు ఎత్తి 1,73,578 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ జలాశయానికి ఎగువ నుంచి భారీ వరద ప్రవాహం రావడంతో 26 క్రస్ట్ గేట్లను ఎత్తి స్పిల్ వే ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద జలకళ సంతరించుకుంది. గోదావరి, ప్రాణహిత నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.



### నెహ్రూ భారత్‌ను రెండు సార్లు

## విభజించారు

- ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో..
- మరోసారి సింధూ నదిని ముక్కలు చేసి..
- దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లింది
- సింధూ నది ఒప్పందం వల్ల 80 శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయి
- భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదు
- ఆ విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారు - ప్రధాని నరేంద్ర మోదీ

2లో...

# తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి

## - ఇండియా కూటమి నేతలు చెబితే.. కేసీఆర్‌ను కలుస్తా
## - మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి...



మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, హైదరాబాద్:** దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను ఎన్డీయే దుర్వినియోగం చేస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. జూబ్లీహిల్స్‌లోని నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థలను ఎన్డీయే అపహాస్యం చేస్తోంది. రాజ్యాంగ రక్షణ కోసం పోరాడుతున్న కూటమి ఒక వైపు.. రాజ్యాంగాన్నే రద్దు చేయాలని చూస్తున్న కూటమి మరో వైపు. పీవీ నరసింహారావు తర్వాత తెలుగువాడిని కీలక పదవిలో కూర్చోబెట్టే అవకాశం మనకు వచ్చింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఏకతాటి మీదకు రావాలి.
టీడీపీ, వైసీపీ, భారత రాష్ట్ర సమితి, ఎంఐఎం సహా అన్ని పార్టీలు.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలపాలి. చంద్రబాబు, కేసీఆర్, జగన్, పవన్ కల్యాణ్‌కు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయాలకు అతీతంగా తెలుగు రాష్ట్రాల నేతలంతా కలిసి రావాలి. ఆనాడు ప్రధాని పీవీ నరసింహారావుకు ఎన్టీఆర్ మద్దతు ఇచ్చారు. నంద్యాల ఉప ఎన్నికలో పీవీపై పోటీ పెట్టకుండా గెలిపించారు. తెలుగువాడు అత్యున్నత స్థానంలో ఉండాలనే భావనతో సహకరించారు. ఇప్పుడు మరోసారి తెలుగు నేతలంతా ఎన్టీఆర్ స్ఫూర్తితో సహకరించాలి. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చారు. న్యాయమూర్తిగా, లోకాయుక్తగా దేశానికి సేవలందించారు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**ఇండియా కూటమి నేతలు చెబితే.. కేసీఆర్‌ను కలుస్తా**

మీడియాతో ఇష్టాగోష్ఠి సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థి గెలుపుకోసం మాజీ సీఎం కేసీఆర్‌ను కలుస్తారా? అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు తనదైన శైలిలో సీఎం సమాధానం ఇచ్చారు. "ఇండియా కూటమి నేతలు చెబితే కేసీఆర్‌ను కలుస్తా. ఆయన ఆస్పత్రిలో ఉన్నప్పుడు నేనే వెళ్లి కలిశాను. కానీ, ప్రస్తుతం అపాయింట్‌మెంట్ ఇస్తారో.. లేదో తెలియదు. పార్టీలకు అతీతంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి పోటీ చేస్తున్నారు. ఆత్మప్రభోదానుసారం ఓట్లు వేయాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నా" అని రేవంత్‌రెడ్డి అన్నారు.



## జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను కొట్టివేయండి

మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, హైదరాబాద్:** కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రస్తుతం ఈ పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు విచారణ అర్హత లేదని, కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తమ విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై14. 03. 2024న జస్టిస్ పీసీ ఘోష్ ఛైర్మన్‌గా జ్యుడిషియల్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం విచారణకు నియమించింది. దాదాపు 16 నెలలు ఘోష్ కమిషన్.. నాటి ముఖ్యమంత్రి, అప్పటి సాగునీటి, ఆర్థిక మంత్రులు...ఐఏఎస్, ఇంజినీరింగ్ అధికారులు, నిర్మాణ సంస్థలు, ప్రజాసంఘాలు, పాత్రికేయులు, ముందుకొచ్చిన ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించింది. కేసీఆర్, హరీశ్‌రావు, ఈటలను ప్రశ్నించి... వారి వివరణను విశ్లేషించింది. గత నెల 31వ తేదీన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. కమిషన్ నివేదికను మంత్రివర్గం ఆమోదించిన విషయం తెలిసిందే.

# ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి


## క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



మొదటిపేజీ తరువాయి...

విశ్వంభర, హైదరాబాద్: రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందేందుకు పెట్టుబడులు కీలకం .. జాగ్రత్తగా వనరులను వినియోగించుకుంటూ ప్రాధాన్యత క్రమంలో వివిధ శాఖల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం, సబ్ కమిటీ చైర్మన్ భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రులు, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులైన ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీతక్క లతో కలిసి డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సహజంగా రాబడికి, బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా 1:3 వంతుల పద్ధతిన పనుల కేటాయింపు అనేది కొన్ని దశాబ్దాలుగా పాలనలో పాటిస్తున్న విధానమని డిప్యూటీ సీఎం తెలిపారు. అయితే గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు ఆదాయంతో, బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుండా కొన్ని శాఖల్లో 1:25 వంతున అభివృద్ధి పనులకు అనుమతులు ఇచ్చారు. వాటిని ప్రారంభించి వెళ్లిపోయారు. ఫలితంగా నిధుల కొరతతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి, కొత్తగా వచ్చిన మంత్రులు వారి శాఖలో పనులు ప్రతిపాదించే పరిస్థితి లేకుండా పోయిందని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. గత ప్రభుత్వ పెద్దల నిర్ణయాల మూలంగా ప్రస్తుతం ఏ పని పూర్తయ్యే పరిస్థితి లేదు, ఏ పనికి నిధులు ఇవ్వలేని పరిస్థితి నెలకొందని డిప్యూటీ సీఎం అధికారులకు వివరించారు. వివిధ శాఖల్లో నెలకొన్న ఆందోళనకర, అనారోగ్యకర పరిస్థితులను వివిధ శాఖల కార్యదర్శులు సరిచేయాలని డిప్యూటీ సీఎం ఆయా శాఖల కార్యదర్శులను ఆదేశించారు. మొదటగా 95%పూర్తయిన పనులను గుర్తించండి.. ఈ తరహాలోనే పనుల ప్రాధాన్యతను గుర్తిస్తూ, ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు పోవాలని డిప్యూటీ సీఎం అధికారులకు తెలిపారు. వివిధ శాఖల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో రాష్ట్రంలోని అన్ని నియోజ కవర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, నాబార్డ్ సహకారంతో చేపట్టిన పనులను ప్రాధాన్యతగా భావించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖలకు నూరు శాతం ప్రాధాన్యత ఇచ్చి మరి కొన్ని శాఖలకు 10 శాతం మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారు, ఆ తరహా పరిస్థితి ఇప్పుడు ఏర్పడకూడదని మంత్రులు అధికారులకు సూచించారు. ఒకవైపు అభివృద్ధి పనులకు నిధులు ఖర్చు చేస్తూనే మరోవైపు ఆదాయాలు పెంచుకునే విధంగా అందరూ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని మంత్రులు సూచించారు. సబ్ కమిటీ సమావేశానికి వచ్చేముందు ఆయా శాఖల ఉన్నతాధికారులు సంబంధిత మంత్రులతో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రాధాన్యత జాబితాలను సిద్ధం చేసుకుని రావాలని మంత్రులు సూచించారు.
సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజ్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, విద్యుత్‌శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీనవీన్ మిట్టల్, పంచాయతీరాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్,విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, పట్టణాభివృద్ధిశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ టి కే శ్రీదేవి,గృహ నిర్మాణ శాఖ ఎండి గౌతం, హోం శాఖ సెక్రెటరీ రవి గుప్తా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


## నెహ్రూ భారత్‌ను రెండు సార్లు విభజించారు



మొదటిపేజీ తరువాయి...

విశ్వంభర, ఢిల్లీ: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశాన్ని రెండుసార్లు విభజించారని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే..భారత్‌కు చెందిన సింధూ నదిని ముక్కలు చేసి మరోసారి విభజించారన్నారు. దీనివల్ల దేశంలో వ్యవసాయానికి గణనీయమైన నష్టం వాటిల్లిందన్నారు. కొంత కాలానికి పాకిస్థాన్‌తో తాను చేసుకున్న సింధూ నది ఒప్పందం వల్ల 80శాతం నీరు ఆ దేశానికి వెళ్లాయని.. భారత్‌కు మాత్రం ఎలాంటి ప్రయోజనం లేదనే విషయాన్ని నెహ్రూనే స్వయంగా అంగీకరించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమ న్నారు. రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్ర్యపు హక్కును కాలరాసేం దుకు నెహ్రూ (%చీవష్ట్రతీబ%) హయాంలో రాజ్యాంగ సవరణ చేశారని మోదీ మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.

# విపక్షాల ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షంవిజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. "దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓఅభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈనిర్ణయం తీసుకున్నాయి" అనిఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.

**ఉస్మానియా వర్సిటీ నుంచి..**

జస్టిస్‌బి.సుదర్శన్ రెడ్డి స్వస్థలం తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా ఆకులమైలారం. 1946 జులైలో జన్మించిన ఆయన 1971లో ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారు. అనంతరం అదే ఏడాది డిసెంబర్ 27న బార్ కౌన్సిల్‌లో నమోదు చేసుకున్నారు. 1995 మే 2న ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2005లో గువాహటి హైకోర్టు సీజేగా పని చేశారు. 2007–11 మధ్య సుప్రీంకోర్టు జడ్జిగానుసేవలందించిన ఆయన.. 2013 మార్చిలో గోవా తొలి లోకాయుక్తగా బాధ్యతలు స్వీకరించారు. వ్యక్తిగత కారణాలతో ఏడు నెలల్లోనే ఆపదవికి రాజీనామా చేశారు. మరోవైపు ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్‌ను ప్రకటించిన ఎన్డీయే.. ఆఎన్నికను ఏకగ్రీవం చేయాలని ప్రయత్నాలు చేసింది. ఇందులో భాగంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఫోన్ చేసి మద్దతు ఇవ్వాలని కోరినట్లు సమాచారం. అంతకుముందు భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా కూడారాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగాఎన్నుకోవాలని విపక్షాలకువిజ్ఞప్తి చేశారు. తాజాగా విపక్షాలు కూడా అభ్యర్థిని ప్రకటించడంతో రాధాకృ ష్ణన్, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డిల మధ్య పోటీ అనివార్యమైంది.

# 40 అంతస్తులంత జంబో రాకెట్ నిర్మిస్తున్నాం

## ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్



మొదటిపేజీ తరువాయి...

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో:** భారత అంతరిక్ష పరిశోధనసంస్థ ఇస్రో కీలక ముందడుగు వేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఏకంగా 40 అంతస్తుల భవనమంత భారీ రాకెట్ నిర్మించే పనిలో నిమగ్నమైనట్లు ఆ సంస్థ ఛైర్మన్ వి.నారాయణన్ వెల్లడించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయస్నాతకోత్సవంలో ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ఏడాది నావిక్ ఉపగ్రహం, ఎన్1 రాకెట్ ప్రయోగం, అమెరికాకు చెందిన 6,500 కిలోల బరువైన కమ్యునికేషన్ శాటిలైట్‌ను కక్ష్యలోకి చేర్చడం వంటి ప్రాజెక్టులు చేపట్టనుందన్నారు. "మీకు తెలుసా.. అబ్దుల్ కలామ్ జీ తయారు చేసిన తొలిరాకెట్ 17 టన్నుల లిఫ్ట్‌ఆఫ్ బరువుతో.. 35 కిలోల ఉపగ్రహాన్ని దిగువ భూకక్ష్యకు చేర్చింది. కానీ,నేడు 75,000కిలోల బరువైన పేలోడ్‌ను దిగువ భూకక్ష్యకు చేర్చడంపై పనిచేస్తున్నాం. అందుకు అవసరమైన రాకెట్ 40అంతస్తులభవనం అంత ఎత్తు ఉంటుంది" అనిపేర్కొన్నారు. ప్రస్తుతం భారత్‌కు కక్ష్యలో 55 ఉపగ్రహాలు ఉన్నాయని చెప్పారు. వచ్చే మూడు లేదా నాలుగేళ్లలో వీటి సంఖ్య మూడు లేదా నాలుగు రెట్లు పెరగనుందన్నారు. ఇస్రో ప్రస్తుతం టెక్నాలజీ డెమానిస్ట్రేషన్ శాటిలైట్ (టీడీఎస్), నౌకాదళం కోసం సిద్ధం చేసిన జీశాట్–7ఆర్ ప్రయోగించనుంది. ఇది ఇప్పటికే కక్ష్యలో ఉన్న జీశాట్–7 (రుక్మిణి) స్థానాన్ని భర్తీ చేయనుంది. ఉస్మానియాలో జరిగిన స్నాతకోత్సవంలో నారాయణన్‌కు గౌరవ డాక్టరేట్‌ను అందజేశారు. భారత అంతరిక్ష కార్యక్రమానికి ఆయన చేసిన సేవలకు గాను ఈ పురస్కారం లభించింది. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా దీనిని అందుకొన్నారు.

# మెరుగుపర్చడం, క్రమబద్ధీకరించడమే లక్ష్యం




**విశ్వంభర, నేషనల్ బ్యూరో:**

ఓట్ల చోరీ వంటి ఆరోపణలతో ఎన్నికల సంఘాన్ని ప్రతిపక్షాలు లక్ష్యంగా చేసుకున్నాయి. బిహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణపైనా ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఈ పరిణామాల నడుమే ఈసీ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ప్రక్రియను మరింత మెరుగుపర్చడం, క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా గత ఆరు నెలల్లో 28 రకాల చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. మరణాల నమోదు డేటాను అనుసంధానించడం ద్వారా క్షేత్రస్థాయి ఎన్నికల అధికారులకు మృతి చెందిన ఓటర్ల గురించి సకాలంలో సమాచారం అందుతుందని తెలిపింది. ఎన్నికల ప్రక్రియ బలోపేతానికి.. భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులుబీ ఎన్నికల వ్యవస్థ బలోపేతం, ప్రక్షాళనబీ సాంకేతికత వినియోగం పెంపుబీ ఓటర్ల జాబితాలను సరిచేయడంబీ ఓటింగ్ ప్రక్రియను సులభతరం చేయడంబీ ఈసీ సామర్థ్యాలను పెంపొందించడం వంటి విభాగాల్లో చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కీలక సంస్కరణగా పేర్కొంది. అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడం, అనర్హుల పేర్లు లేకుండా చూసుకోవడమే ఈ ప్రక్రియ ప్రధాన లక్ష్యమని చెప్పింది.
ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ఎన్నికల సంఘం ఇటీవల ఖండించిన విషయం తెలిసిందే. తమకు ఎలాంటి భేదభావాలు ఉండవని, అన్ని పార్టీలను సమానంగా చూస్తామని ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఓటర్లపై నకిలీలనే ముద్రవేసే ఎత్తులను తాము అంగీకరించబోమని స్పష్టం చేశారు. 'ఓట్ల చోరీ' ఆరోపణలపై రాహుల్ గాంధీ వారం రోజుల్లోపు అఫిడవిట్ సమర్పించాలని, లేనిపక్షంలో వాటిని నిరాధారమైనవిగా పరిగణిస్తామన్నారు.

# 'ఆపరేషన్ సిందూర్'పై ప్రత్యేక పాఠాలు

## – ప్రవేశపెట్టిన ఎన్‌సీఈఆర్‌టీ

**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** 'ఆపరేషన్ సిందూర్'పై రూపొందించిన రెండు ప్రత్యేక పాఠాలను ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసింది. 'ఆపరేషన్ సిందూర్ ' కేవలం సైనిక చర్య కాదని.. శాంతిని కాపాడేందుకు, పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయినవారిని గౌరవించేందుకు ఒక వాగ్దానమని పేర్కొంది. ఈ ఉగ్రదాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని పాకిస్థాన్ ఖండించినప్పటికీ.. ఆ దేశ సైనిక, రాజకీయ నాయకత్వమే దీనికి నేరుగా ఆదేశించినట్లు వాటిలో ప్రస్తావించింది. 3 నుంచి 12 తరగతుల వరకు కరికులమ్‌లో అనుబంధ మెటీరియల్‌గా
ఈ ప్రత్యేక మాడ్యూళ్లను ఎన్‌సీఈఆర్‌టీ ప్రవేశపెట్టింది. 'ఆపరేషన్ సిందూర్ – ఏ సాగా ఆఫ్ వాలర్' అనే మాడ్యూల్‌ను 3 నుంచి 8వ తరగతి విద్యార్థులకు, 'ఆపరేషన్ సిందూర్– ఏ మిషన్ ఆఫ్ ఆనర్ అండ్ బ్రేవరీ' అనే మాడ్యూల్‌ను 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ప్రవేశపెట్టింది. బడి ఈడు పిల్లల్లో దేశ సైనిక శక్తి గురించి అవగాహన పెంచే లక్ష్యంతో ఈ ప్రత్యేక పాఠ్యాంశాలను రూపొందించినట్లు తెలుస్తోంది.
"మే 7న పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు చేపట్టింది. సామాన్య పౌరులకు ఎటువంటి హాని కలగకుండా చర్యలు తీసుకుంది. ప్రతి లక్ష్యాన్ని రెండుసార్లు చెక్ చేసుకుంది. ఉగ్రదాడుల సూత్రధారులు శిక్ష నుంచి తప్పించుకోలేరని ఈ ఆపరేషన్ ద్వారా భారత్ చాటిచెప్పింది" అని సంబంధిత మాడ్యూళ్లలో ఎన్‌సీఈఆర్‌టీ ప్రస్తావించింది. 'ఆపరేషన్ సిందూర్'ను ధైర్యం, వ్యూహం, ఆవిష్కరణల విజయంగా పేర్కొంది.



## సదాశివపేటకు రోజు రెండు గంటలు

# మంజీరా నీరు సరఫరా చేయాల్సిందే

### రూ.200 కోట్లు అయినా సరే.. సీఎం రేవంత్ రెడ్డి నీ అడిగి నిధులు తీసుకువస్తా:టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



విశ్వంభర, హైదరాబాద్ : సదాశివపేట మున్సిపాలిటీ ప్రజలకు రోజుకు రెండు గంటల పాటు మంజీరా నీరు సరఫరా చేయాల్సిందేనని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు.మంజీరా నీటి సరఫరా కోసం 200 కోట్లు అయినా సరే సీఎం రేవంత్ రెడ్డి నీ అడిగి నిధులు తీసుకువస్తానని పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్, పబ్లిక్ హెల్త్ అధికారుల తో రాష్ట్ర సచివాలయం లో జగ్గారెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సదాశివపేట మున్సిపాలిటీ లో మిషన్ భగీరథ వాటర్ ఫిల్టర్ కావడం లేదని అలాగే మున్సిపాలిటీ కి చాలినంత వాటర్ రావడం లేదన్నారు.సదాశివపేట మున్సిపాలిటీ లో కొత్త కాలనీలు వచ్చాయని, జనాభా పెరిగిందని దానికి అనుగుణంగా ఏటిగడ్డ సంఘం వద్ద ఫిల్టర్ బెడ్, సదాశివ పేట శివారులో ఇంటెక్ వెల్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.ఏటి గడ్డ సంగం బదులుగా నేరుగా సింగూర్ నుండి నీటి నీ తరలి స్తే ఉపయోగం ఉంటుందని అందుకు అనుగుణం గా ప్రణాళిక చేయాలని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.మిషన్ భగీరథ ద్వారా కాకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యం లో స్వయంగా నీటి సరఫరా జరాగాలన్నారు. మూడు కాలనీలకు ఒక టాంక్ చొప్పున ఆరు లక్షల గ్యాలన్ ల కెపాసిటీ తో ఏర్పాటు చేయాలి అని తెలిపారు. జనాభా కు అనుగుణంగా మొత్తం 11 ట్యాంకుల నిర్మాణం చేయాలని జగ్గారెడ్డి కి అధికారులు తెలిపారు. రోజూ ఉదయం, సాయంత్రం రెండు గంటల చొప్పున నీరు వచ్చేలా అలాగే మొదటి ఫ్లోర్ కు సైతం నీరు ఎక్కెలా ప్రెషర్ తో సరఫరా చేసేలా డిజైన్ చేయాలని పేర్కొన్నారు. ఇప్పుడున్న సిబ్బంది తో డిజైన్ చేయలేరు కాబట్టి కన్సల్టెంట్ ను నియమించుకోవాలని దానికి అవసరం అయిన ఖర్చులను తాను భరిస్తానని అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.సదాశివ పేట పట్టణం లో వసరమైన చోట పాత ట్యాంక్ లు, డిస్ట్రిబ్యూషన్ లైన్ ల స్థానం లో కొత్తది ఏర్పాటు చేయండని ఈ సందర్భంగా అధికారులకు జగ్గారెడ్డి సూచించారు.

## యాదగిరిగుట్టకు మూడు

# ఐఎస్ఓ, గుడ్ గవర్నన్స్ సర్టిఫికెట్స్

### దేశంలోనే ఎనర్జీ ఆడిట్‌ను నిర్వహించిన తొలి ఆలయంగా యాదగిరిగుట్ట



విశ్వంభర, హైదరాబాద్ : యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ ఆలయానికి నాలుగు ఐఎస్వో 9001 , ఐఎస్వో 22000 లతో కలిపి నాలుగు సర్టిఫికేషన్ పురస్కారాలు యాదగిరి గుట్ట లయానికి లభించాయి. దేశంలోనే ఎనర్జి ఆడిట్ నిర్వహించిన మొట్ట మొదటి ఆలయంగా, స్వామివారి అన్న, ప్రసాదాల విషయంలో అత్యంత ఉన్నత ప్రమాణాలు, గుట్ట సందర్శనకు వచ్చే యాత్రికులకు మెరుగైన , సంతృప్తికర సౌకర్యాలు కల్పించడం, భక్తులకు సంతృప్తికరమైన దైవ దర్శనం కల్పించడం, తదితర అంశాలకు ఈ నాలుగు అవార్డులు లభించాయి. గత రెండు నెలలుగా విజయవంతంగా ఐఎస్ఓ ఇన్స్పెక్షన్ సర్టిఫికేషన్, ఆడిట్ ను హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ఆధ్వర్యంలో గుట్టలో నిర్వహించారు.కాగా ఈ ఐఎస్వో సర్టిఫికెట్లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దనసరి అనసూయ, సి.ఎస్ రామకృష్ణా రావు ల సమక్షంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, ఎండోమెంట్ కమీషనర్, యాదగిరిగుట్ట కార్యనిర్వహణాధికారి వెంకట్ రావు లకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్ బాధ్యులు ఆలపాటి శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మకు రంగురంగుల పుష్పాలతో ప్రత్యేక అలంకరణ



విశ్వంభర, బల్కంపేటః శ్రావణ మాసం చివరి మంగళవారం సందర్భంగా బల్కంపేట రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారిని రకరకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజామున వేదపండితులు అభిషేకం, కుంకుమార్చన, ధూపదీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రావణ మాసం ఆఖరి మంగళవారం రోజున అమ్మవారిని దర్శించుకుంటే తమ కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం.

## విషయం: చేనేతఉత్పత్తులపై జీఎస్టీ మినహాయించాలి



విశ్వంభర, హైదరాబాద్ః దేశం అంతటా లక్షలాది మంది చేనేత కార్మికుల దుస్థితిని మీ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను, వారు అపూర్వమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. చేనేత రంగం కేవలం ఒక పరిశ్రమ మాత్రమే కాదు, భారతదేశ సంస్కృతి, సంప్రదాయం మరియు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ యొక్క సజీవ వ్యక్తీకరణ. తరతరాలుగా, నేత కుటుంబాలను నిలబెట్టింది, వారసత్వాన్ని సంరక్షించింది. మహిళలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించింది.అయితే, ఈ రంగం నేడు మనుగడ సాగించడానికి కష్టపడుతోందని అఖిలభారత పద్మశాలి సంఘం చేనేత విభాగ ఇన్చార్జ్ రాజకీయ విభాగ అధ్యక్షుడు బొల్లా శివశంకర్ అన్నారు. చేనేతల సమస్యలపై ఆయన ప్రధాని మోడీకి లేఖ రాశారు. నేత కార్మికులు పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, పెరిగిన లేబర్ ఛార్జీలు మరియు కార్పొరేట్ ఆధారిత పవర్ లూమ్‌లు మరియు చౌకగా దిగుమతి చేసుకున్న ముద్రిత వస్త్రాల నుండి గట్టి పోటీని ఎదుర్కొంటున్నారు. చేనేత ఉత్పత్తులకు ఆర్డర్లు బాగా తగ్గాయి, చేతివృత్తులవారికి పెద్దగా ఆశ లేదు. ఈ ఇబ్బందుల మధ్య, ఇటీవలి బడ్జెట్‌లో %+టూ% మినహాయింపుపై సంఘం తన అంచనాలను పెట్టుకుంది. దురదృష్టవశాత్తు, వారి ఆశలు నెరవేరలేదు, వారి బాధను మరింత పెంచింది.గత మూడు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా ఉన్న నేత కార్మికుల సంఘం 0% %+టూ% ఉద్యమం ద్వారా ఉపశమనం కోసం నిరంతరం డిమాండ్ చేస్తోందని నొక్కి చెప్పడం ముఖ్యం. ఈ ఉద్యమం దక్షిణ భారతదేశంలోని సాంప్రదాయ నేత రాష్ట్రాల నుండి మాత్రమే కాకుండా, న్యాయం కోసం ఈ సమిష్టి పిలుపులో చురుకుగా చేరిన గుజరాత్‌లోని నేత కార్మికుల సంఘం నుండి కూడా విస్తృత భాగస్వామ్యాన్ని పొందింది. ఇది ప్రాంతాలు మరియు రాష్ట్రాలను కలుపుతూ సమస్య యొక్క తీవ్రత మరియు ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది.మీ మిత్రపక్ష ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు గారు ఇటీవల రాష్ట్ర సచివాలయంలో చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఈ రంగం పునరుద్ధరణపై దృష్టి సారించి సమగ్ర సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించారు. ఇది జాతీయ స్థాయిలో తక్షణ జోక్యం యొక్క అవసరాన్ని స్పష్టంగా నొక్కి చెబుతుంది.ఈ సందర్భంలో చేనేత, నేత ఉత్పత్తులకు పూర్తి జీఎస్టీ మినహాయింపును అందించాలని నేను మీ నాయకత్వాన్ని వినయంగా అభ్యర్థిస్తున్నాను. ఇటువంటి చర్య చేతివృత్తులవారికి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది, గ్రామీణ ఉపాధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును కాపాడుతుంది. ఇది సాంప్రదాయ చేతిపనులకు భారీగా ఉత్పత్తి చేయబడిన,దిగుమతి చేసుకున్న వస్తువులకు వ్యతిరేకంగా న్యాయమైన పోటీని కూడా నిర్ధారిస్తుంది.ప్రధానమంత్రి జీ, లక్షలాది నేత కుటుంబాలు, వీరిలో చాలా మంది మహిళలు మరియు బలహీన వర్గాలకు చెందినవారు, రక్షణ మరియు మద్దతు కోసం మీ జోక్యాన్ని ఎదురు చూస్తున్నారు. ఈ చారిత్రాత్మక రంగాన్ని పునరుజ్జీవింపజేయడంలో మరియు భారతదేశ చేనేత వారసత్వాన్ని సజీవంగా ఉంచే వారి జీవనోపాధిని కాపాడడంలో "నో విధానం చాలా దూరం వెళ్తుంది.

## సింగరేణికి బంగారు

# అవకాశం వచ్చింది: సీఎండీ బలరామ్



విశ్వంభర, హైదరాబాద్: సింగరేణి సంస్థ కీలక ఖనిజరంగంలోకి ప్రవేశించింది. బంగారం, రాగి గనుల అన్వేషణకు లైసెన్స్ దక్కించుకుంది. కర్ణాటకలోని దేవదుర్గ్‌లో బంగారం, రాగి గనుల అన్వేషణ లైసెన్స్ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ వేలంలో 37.75శాతం రాయల్టీని కోట్ చేయడం ద్వారా సింగరేణి ఎల్-1 బిడ్డర్‌గా నిలిచిందని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. సింగరేణిని ఇతర రంగాల్లోకి విస్తరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా చేస్తున్న ప్రయత్నంలో తొలి విజయం సాధించినట్టు ఆయన పేర్కొన్నారు. రానున్న ఐదేళ్లలో ఈ గనుల్లో అన్వేషణ పూర్తి చేస్తామని సీఎండీ బలరామ్ స్పష్టం చేశారు.కర్ణాటక దేవదుర్గ్ లోని బంగారం, రాగి నిక్షేపాలు ఉన్న ప్రాంతంలో సింగరేణి అన్వేషణ విభాగం ఆధ్వర్యంలో త్వరలో పరిశోధన చేయనుంది. వివిధ రకాల అన్వేషణల అనంతరం తుది ఫలితాలను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక రూపంలో సమర్పించాల్సి ఉంటుంది. అనంతరం కేంద్రం ఈ గనులను మైనింగ్ కోసం వేలం వేస్తుంది. ఆ గనులను సింగరేణి లేదా ఇతర సంస్థలు దక్కించుకోవడానికి అవకాశం ఉంటుంది. ఈ గనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీలో 37.75 శాతాన్ని ఆ గని జీవిత కాలం పాటు సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది. ఈ అన్వేషణ కోసం దాదాపు రూ.90 కోట్లు వ్యయం అవుతుండగా..అందులో రూ.20 కోట్లు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీగా చెల్లిస్తుంది.

## కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని

# ఆ రెండు పార్టీల కుట్ర: మహేశ్ కుమార్ గౌడ్



విశ్వంభర, హైదరాబాద్: రాష్ట్రానికి రావాల్సిన యూరియాను కేంద్రం తక్షణమే ఇవ్వాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం మీద అక్కసుతో రాష్ట్రానికి రావాల్సిన వాటా ఇవ్వట్లేదని ఆరోపించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని విమర్శించారు. "కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదు. భాజపా, భారత రాష్ట్ర సమితి లోపాయికారీ ఒప్పందంతో యూరియాను అడ్డుకుంటున్నాయి. కాంగ్రెస్‌ను అభాసుపాల్జేయాలని కుట్ర చేస్తున్నాయి. ఇప్పటికే యూరియా కోసం సీఎం రేవంత్, మంత్రి తుమ్మల కేంద్రానికి లేఖ రాశారు. రైతులు ఆందోళన చెందవద్దు" అని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.

## టీటీడీ తరహాలోనే

# యాదగిరిగుట్ట దేవస్థానంలో నిత్యాన్నదానం

### - తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొండా సురేఖ
### -టీటీడీ అన్నదాన సత్రంలో భోజనం చేసిన మంత్రి



విశ్వంభర, తిరుపతి : ప్రజా ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీవారిని కోరుకున్నానని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. తన జన్మదినం పురస్కరించుకుని మంగళవారం మంత్రి కొండా సురేఖ తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఈ రోజు నా పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారిని దర్శించుకోని స్వామివారి ఆశీస్సులు కుటుంబ సమేతంగా వచ్చి తీసుకున్నట్లు తెలిపారు. స్వామి ఆశీర్వాదంతో తెలంగాణలో మా ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనికి మరింత తోడ్పాటు, దీవెనలు అందించాలని శ్రీవారిని ప్రార్థించినట్లు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కారు చేపట్టే కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్ళాలని మా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పని పేద ప్రజలకు అందేలా స్వామివారు ఆశీర్వదించాలని కోరుకున్నారని తెలిపారు. అనంతరం టీటీడీ అన్నదాన సత్రంలో సామాన్య భక్తురాలిగా భోజనం చేసిన మంత్రి కొండా సురేఖ,అన్నదానానికి సంబంధించి పూర్తి వివరాలను అడిగి తెలుసుకోని, టీటీడీ తరహాలోనే తెలంగాణలోని యాదగిరిగుట్ట దేవస్థానంలో కూడా నిత్యాన్నదాన కార్యక్రమం చేపడుతున్నామని అక్కడి భక్తులకు తెలిపారు.

## ఉధృతంగా మూసీ ప్రవాహం..

# వాహనాల రాకపోకలకు అంతరాయం



విశ్వంభర, యాదాద్రి భువనగిరిఃఎగువన కురుస్తున్న వర్షాలకు యాదాద్రి భువనగిరి జిల్లాలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కుంటలు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. జిల్లాలోని బీబీనగర్ మండలం రుద్రవెల్లి వద్ద లోలెవల్ బ్రిడ్జిపై నుంచి మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తోంది. లోలెవల్ బ్రిడ్జికి ఇరువైపులా పోలీసులు బారికేడ్‌లను ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో పరిసర ప్రాంతాల ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగింది. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచించారు. భారీ వర్ష సూచన నేపథ్యంలో మూసీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గణేష్ ఉత్సవాలు

### రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్




విశ్వంభర, హైదరాబాద్ : హైదరాబాద్ సహా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల్లో రానున్న గణేష్ ఉత్సవాలను తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా వైభవోపేతంగా నిర్వహిస్తామనిరాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలగణేష్ ఉత్సవాలు-2025 ఏర్పాట్ల పైఎంసిఆర్ హెచ్ఆర్ డి లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఏమ్మెల్సీ దయానంద్, డీజీపి డా జితేందర్ , ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, భాగ్యనగర్, బాలాపూర్, ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూఈ నెల 27 వ తేదీన ప్రారంభమై సెప్టెంబర్ 6 వ ముగియనున్నగణేష్ ఉత్సవాలు-2025 సజావుగా జరిపేందుకు నిర్వాహకులు,ప్రజలు తమ పూర్తి సహకారం అందించాలనీ ప్రభుత్వం తరపున కోరుతునన్నారు.భక్తి పారవశ్యంతో ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ధార్మిక కార్యక్రమాన్ని గతం సంవత్సం కంటే ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం అందిస్తుందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సూచన, మార్గదర్శనం మేరకు గణేష్ ఉత్సవాల ప్రతిష్టాపన, నిర్వహణ, నిమజ్జనం సజావుగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.శాంతి భద్రత లకు విఘాతం కలగకుండా , ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్, అగ్ని ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు చేపట్టలనీ సంబంధిత అధికారులకు సూచించారు. నిర్వాహకులు స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రతి మండపం వద్ద విద్యుత్ ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కరపత్రాలను ముద్రించి ప్రజలకు పంపిణీ చేయాలని విద్యుత్ అధికారులకు మంత్రి సూచించారు.


## రాహుల్‌ను ప్రధానిని చేయడమే

# లక్ష్యంగా పని చేస్తాం : తేజస్వీ యాదవ్



విశ్వంభర, నేషనల్ బ్యూరోః కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తాం అని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ.. రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార యాత్ర' ప్రారంభించిన సంగతి తెలిసిందే. మంగళవారం నవాడాలో జరిగిన ఈ యాత్రలో తేజస్వీ పాల్గొని మాట్లాడారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతిపక్షాలన్నీ కృషి చేస్తాయన్నారు. తేజస్వీ వ్యాఖ్యల సమయంలో రాహుల్ కూడా పక్కనే ఉన్నారు. ఇక, దీనికి ముందు తేజస్వీ ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ.. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విలేకరుల సమావేశంలో ఆయన వాస్తవాల తో కూడిన స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను ఆయన చదివి వినిపించారని ఎద్దేవా చేశారు. ప్రాణాలతో ఉన్నవారిని చనిపోయినట్లు ఎందుకు పేర్కొంటున్నారో తమకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఆయన భాజపా లో సభ్యత్వం తీసుకొని ఉంటే చెప్పాలంటూ విమర్శలు చేశారు. ఓటర్ అధికార యాత్రకు ప్రజల నుంచి పెద్దఎత్తున మద్దతు లభిస్తుందన్నారు. దీంతో ఎన్నికల సంఘాన్ని ప్రభావితం చేసి.. భాజపా ఓట్లను ఎలా దొంగిలిస్తుందో ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు.

# వాస్తవిక జీవిత చిత్రణే ఇతివృత్తంగా మేరెడ్డి యాదగిరి రెడ్డి కథలు




కథ జీవితానికి ప్రతిబింబం. జీవితంలోని అనేక పార్శ్వాలను కథ తనలో ఇముడ్చుకుంటుంది. వాస్తవిక జీవిత చిత్రణే ఆధునిక కథ ప్రధాన లక్షణం. మేరెడ్డి యాదగిరి రెడ్డి కథలు కూడా ఇందుకు మినహాయింపు కాదు. మేరెడ్డి నల్లగొండ కథా సాహిత్యానికి సంబంధించి మలితరం రచయిత. బండారు అచ్చమాంబ మొదలు, శేష బట్టర్ రామ నరసింహారావు, షబ్నవీస్ వెంకట రామ నరసింహారావు కే రాములు, వెంకోబారావు, కట్టంగూరి నరసింహారెడ్డి, కోదాటి శ్రీనివాసరావు, పులిజాల వెంకట రంగారావు, చెరుకుపల్లి రఘోత్తమ రావు, హరికృష్ణ రావు, బోయనపల్లి రంగారావు ఆవుల పిచ్చయ్య, వట్టి కోట ఆల్వార్ స్వామి, ధవళా శ్రీనివాసరావు, కాంచనపల్లి చిన్న వెంకట రామారావు, కేఎల్ నరసింహారావు ధరణికోట శ్రీనివాసులు మొదలైన తొలి తరం కథా రచయితల తోవలో 1970 నుంచి ఐదు దశాబ్దాలకు పైగా విరివిగా కథలు రాస్తున్న మేరెడ్డి యాదగిరి రెడ్డి కథల్లో సామాజిక స్పృహ, రైతు జీవితం, శాస్త్రీయ దృక్పథం, గ్రామీణ వృత్తుల పట్ల ప్రేమ, మానవీయ బంధాలు, అవినీతి పట్ల నిరసన మొదలైన అంశాలు ఇతివృత్తాలుగా కనిపిస్తాయి. ముఖ్యంగా మేరెడ్డి రైతు కుటుంబం నుంచి వచ్చిన వారు కనుక వీరి కథల్లో రైతు జీవితం చక్కగా దృశ్యమానమవుతుంది. 70వ దశకం నాటి తెలంగాణ పల్లె కరువు చిత్రాన్ని కాన్వాస్ పై ఆవిష్కరించిన అద్భుతమైన కథ 'కరువు'. కరువు కేవలం మనుషులకే కాదు పశువులు సైతం మేత దొరకక అల్లాడిన దుస్థితి. భూస్వాముల పశువులకు కొంత మేత దొరికినా సన్న కారు రైతుల పశువులు మాత్రం ఆకలితో అల్లాడినై. దొర పశువులు తిన్న తర్వాత మిగిలిన పెంట మీద గడ్డి తన పశువులకు తీసుకు వెళ్లడానికి ప్రయత్నిస్తే సన్న కారు రైతు రామయ్య పై దాడి చేస్తాడు రాజిరెడ్డి దొర. ప్రభుత్వం నుంచి వచ్చే కరువు సాయం కూడా పెద్ద దొరలే కాజేసిన వైనాన్ని ఆర్ద్రంగా చిత్రీకరించారు మేరెడ్డి. ఇట్లాంటి కరువుదైన్యాన్ని చితిరించే మరో కథ ఆకలి. వర్షాలు లేక పంటలు పండక నాగుకు తీసుకున్న వడ్లు తిరిగి చెల్లించలేక పంట భూములను వదులుకున్న పేదల బతుకులను ఈ కథ చిత్రించింది. 1970 కాలంలో గ్రామీణ సమాజంలోని దొరల దాష్టీకాలను కళ్లకు కట్టి చూపింది.' మా దొర కన్నుబడ్డ పచ్చటి పొలమైనా పడుచు పిల్లైనా తప్పించుకోలేదు' అనే పరుశురాముడి మాటలు ఆనాటి దొరల దౌర్జన్యాలకు నిలువెత్తు నిదర్శనాలు. తెలంగాణలో నక్సల్బరీ ఉద్యమం బలపడడానికి గల కారణాలు కూడా ఈ కథలో చర్చించారు. కరువు నేపథ్యంలో రైతుల జీవన స్థితిగతులను చర్చించే మరో కథ నీళ్లు.' బోర్ల వ్యవసాయం బావురుమన్నది. లెక్కకు మించి బోర్లు వేయడం వల్ల మూన్నాళ్ళ ముచ్చటై అన్ని ఎండిపోయాయి. రైతు తలమీద గుడ్డ వేసుకున్నాడు. తల పట్టుకున్నాడు. బోర్ల అప్పులు ఒకవైపు కరెంటు బిల్లులు ఒకవైపు తడిసి మోపెడయ్యాయి ' అనే వాక్యాలు రెండువేల సంవత్సరం కాలం నాటి తెలంగాణ రైతుల దుస్థితిని ప్రతిఫలిస్తున్నాయి. ఇదే కథలో దొర బావిలో మాత్రమే ఉన్న నీళ్లు ఒకవైపు, తాగడానికి సైతం నీళ్లు దొరకని మాల గూడెం ఒకవైపు. ఇరువర్గాల మధ్య సంఘర్షణ, చివరకు దొరపై మాల గూడెం తిరుగుబాటు తదితర అంశాలు కరువు వల్ల తిరుగుబాట్లు కూడా తప్పవు అని హెచ్చరికను చేస్తున్నట్లు అనిపిస్తుంది. రాళ్ల వాన కథలోనూ రైతుల గోస దృశ్యమానమైంది. కులం పేరుతో సమాజానికి దూరంగా ఉంచబడ్డ మాల పోచమ్మ రాళ్ల వానలో రాలిన గింజలు ఊడ్చి పెట్టడానికి దొర సహాయం కోరడం ఈ కథలో ఇతివృత్తం. కథాగమనంలో రైతుల కష్టాలు రచయిత చక్కగా చిత్రించారు. 2010లో ప్రచురించిన కొలిమి కథా సంపుటిలో మేరెడ్డి చిత్రించిన రైతు సమస్యలు 2003 వరకు రాసిన కథలతో పోలిస్తే కొంత విభిన్నతను సంతరించుకున్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో మార్కెట్ మాయాజాలంలో చిక్కుకున్న రైతుల వెతలను కొలిమి కథలు రికార్డు చేశాయి. బోరు బిక్కింది కథలో సత్యం సన్న చిన్న కారు రైతులే వరిపై ఆధారపడడం, ఐదు ఎకరాల కంటే మించిన మోతుబరి రైతులు బత్తాయి తోటలకు అలవాటు పడటం, మోటలు తోలే కాలం పోయి వ్యవసాయ బోర్లు వచ్చిన తరువాత పల్లెల్లో రైతుల మధ్య పెరిగిన అనారోగ్య పోటీ, పెద్ద రైతులు డ్రిప్పు మైక్రో ఇరిగేషన్ స్ప్రింక్లర్లు వంటి హైటెక్ వ్యవసాయ పద్ధతులను పాటించడం పెద్ద రైతుల బోర్ల ముందు తక్కువ లోతులో వేసే చిన్న రైతుల బోర్లు బిక్కిపోవడం వంటి మార్పులను రచయిత అద్భుతంగా పాఠకుల ముందు ఉంచారు. భూగర్భ జలవనరులను పరిరక్షించవలసిన అధికారులు సైతం పెద్ద పటేళ్లకు కొమ్ము కాయడం అది తట్టుకోలేక నారాయణ కుప్పకూలిపోవడం సగటు పేద రైతు దుస్థితికి ఈ కథ దర్పణంగా నిలుస్తుంది. పెద్ద చేప చిన్న చేప ను మింగినట్లు ఊర్లో జమీందారీ రైతులు సన్నకారు రైతుల భూములను ఎలా మింగేస్తున్నారో చెప్పే కథ 'బతుకు'. రాఘవరావు అనే మాజీ పట్వారి ప్రభుత్వం దళితుడికి ఇచ్చిన అసైన్డ్ భూమిపై కన్ను వేసి దళితుడైన దాసుకు అవసరం మేరకు కొంత అప్పు ఇచ్చి చివరకు అప్పు కింద భూమిని లాగేసుకోవడం ఇందులోనే కథాంశం. సన్న చిన్న కారు రైతుల వెతలను కళ్లకు కట్టినట్లు చూపింది ఈ కథ. వ్యవసాయం చేయడంలో ఉన్న అష్ట కష్టాలను కళ్ళ ముందు నిలిపింది. రెవిన్యూ వాళ్ళ లంచాలు, కరెంటు కష్టాలు, ప్రకృతి వైపరీత్యాలు, రైతులను ఎట్లా ఇక్కట్లకు గురిచేస్తాయో ఈ కథ ద్వారా తెలుసుకోవచ్చు.

గ్రామాల్లో వ్యవసాయానికి చేతివృత్తులకు అవినాభావ సంబంధం ఉంటుంది. వ్యవసాయదారులు పచ్చగా ఉంటేనే మిగిలిన వృత్తులన్నీ పరిఢవిల్లుతాయి. ముఖ్యంగా వడ్ల కమ్మరి వృత్తి వ్యవసాయంతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉంటుంది. వ్యవసాయ పనిముట్లన్నీ కమ్మరి కొలిమిలో వడ్ల దాతిలో తయారు కావాల్సిందే. ప్రపంచీకరణ పుణ్యమా అని పెరుగుతున్న సాంకేతికత కారణంగా పది అరకలు దున్నే దొరవారు పెద్ద ట్రాక్టర్ తెచ్చుకోవడం, గ్రామంలో పశువులన్నీ కబేలాకు పోగా చిన్న సన్న కారు రైతులు కూడా ట్రాక్టర్ పైనే ఆధారపడడం వంటి కారణాలవల్ల వడ్రంగం తీవ్రంగా దెబ్బతిన్నది. పెద్దబాడిష మూలకు పడ్డది. ఈ ధైన్యమైన పరిణామ క్రమాన్ని చిత్రించిన కథ కొలిమి. ఒకప్పుడు స్వయం ప్రతిపత్తితో బతికిన రైతులు ఇప్పుడు ప్రతి అంశంలోనూ పరాన్న జీవులే కావడానికి గల కారణాలను అన్వేషించిన కథ ఇది. భారతదేశ రైతులపై బహుళ జాతి కంపెనీల పడగ నీడను వివరించిన కథ 'బీటీ విత్తనం'. అధిక దిగుబడి వస్తుందని సంబరపడి దేశవాళి విత్తనాలను నిర్లక్ష్యం చేసిన రైతులు చివరకు ఆ బీటీ విత్తనం దుష్పరిణామాలకు బలి కావలసి వస్తున్న పరిస్థితి గమనించవచ్చు. అధికంగా రసాయనాల వినియోగం ఫలితంగా పత్తి కట్టె పొయ్యిలో పెడితే వంట వండే మహిళలు స్పృహ తప్పి పడిపోవడం, పక్షుల కిలకిల రావాలతో అలరారే పంట పొలాల్లో పక్షుల అలికిడి కనరాకపోవడం , తెల్లారేసరికి మల్లయ్య గొర్ల దొడ్లో మందకు మంద అడ్డం పడడం బీటీ విత్తనం దుష్పరిణామాలే. సహజమైన ప్రాకృతిక జీవనానికి నేటి కార్పొరేటీకరణ రైతులను ఎట్లా దూరం చేస్తుందో తెలిపే ఈ కథ పాఠకులను ఆలోచింపజేస్తుంది. నేటికీ కూడా రైతులకు సరిపడా ఎరువులను ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వాలు ఉన్నాయి. ఎరువుల బస్తాల కోసం రోజుల తరబడి క్యూలో నిల్చోవలసిన దుస్థితి నేడు కూడా దినపత్రికల్లో చూస్తూ ఉన్నాం. 15 ఏళ్ల క్రితం మేరెడ్డి యాదగిరి రెడ్డి గారు రాసిన 'సెజ్' కథ నేటికీని ప్రాసంగికత కోల్పోలేదు అనడానికి ఇది తార్కాణం. సెజ్ కథలో ప్రస్తావించినట్లుగా రైతులు ఎరువుల కోసం పడుతున్న కష్టాలు ఇప్పుడు కూడా కనిపిస్తున్నాయి. పెరుగుతున్న రియల్ ఎస్టేట్ భూమ్ సన్న చిన్న కారు రైతుల భూములను మింగేస్తున్నది. దీనికి తోడు రాజధానికి వంద కిలోమీటర్ల మేర కార్పొరేట్ శక్తులు రైతుల భూములపై కన్నేసాయి. సెజ్ పేరిట బలవంతంగా రైతుల భూములను లాక్కుని నిరాశ్రయులను చేసిన వైనం ఈ కథలో ప్రతిబింబించింది. గ్రామాల్లో రైతులు ఎంత ముఖ్యమో రైతు కూలీలు అంతే ముఖ్యం. మోతుబరి రైతులు హార్వెస్టర్ మిషన్ కొనుక్కొని ఊర్లోకి తేవడం వల్ల రైతు కూలీలు సమ్మె చేయడం, చివరకు జమీందారీ రైతులు దిగివచ్చి హార్వెస్టర్ అమ్మడం మొదలైన సన్నివేశాలు హార్వెస్టర్ కథలో కనిపిస్తాయి. ఇది రైతు కూలీల ఐక్యతను చాటి చెప్పే కథ. టెక్నాలజీ పేదవాడి ఉపా ధిని దెబ్బతీస్తుంది అనడానికి నిదర్శనం ఈ కథ. రుణమాఫీ పేర ప్రభు త్వం ఊదరగొట్టినట్టుగా వాస్తవిక స్థితిలో లేవు అనే సంగతిని వివరించిన కథ రుణమాఫీ. రైతులు తెచ్చిన అప్పు కంటే వడ్డీలు అధికం కావడం, ఏండ్ల తరబడి వరస కరువుల ఫలితంగా రైతులు అప్పులు కట్టలేదన్న సాకుతో రుణమాఫీ వర్తింప చేయకపోవడం మొదలైన రైతుల ఇబ్బం దులను ఆవిష్కరించిన కథ ఇది. రైతు ఆత్మహత్యలకు గల కారణాలను చర్చించిన గత వీలునామా ( బొడ్రాయి కథా సంకలనం ). కరువు ఫలితంగా కనీసం పశువులకు మేత లేక అరక ఎడ్లు, పాలిచ్చే బర్లను సైతం కబేలాకు అమ్ముకోవాల్సిన దుస్థితిని ఈ కథ చిత్రించింది. రైతుగా జీవితంలో ఓడిపోయిన ఓ తండ్రి చివరగా తన కొడుకుకు ఉత్తరం రాసి ఆత్మహత్య చేసుకున్న వైనం కన్నీరు పెట్టిస్తుంది. తన కొడుకు అమెరికా వెళ్లే అవకాశం వచ్చినా నాలుగు లక్షల రూపాయలు ఇవ్వలేని స్థితి, తను నమ్ముకున్న భూమిని అమ్ముకో లేని ధైన్యం. బత్తాయి తోటను నమ్ముకుని చేసిన అప్పులు ఉక్కిరి బిక్కిరి చేశాయి. భార్య పుస్తెల తాడును సైతం అమ్ముకొని పసుపు తాడుతో తిరుగుతున్నది . బిడ్డకు ఇంజనీరింగ్ ఫీజు కట్టలేక కాలేజ్ మానేసింది. ఎరువుల షాపులో బకాయి, బోర్ బండి వాడికి అప్పు, ఆంధ్రా బ్యాంకులో అప్పు గ్రామీణ బ్యాంకులో క్రాప్ లోను రైతు ఉసురు తీయడానికి కారణమయ్యాయి. అందుకే ఓ కవి అన్నట్లు రైతుల వి ఆత్మహత్యలు కావు సర్కారు హత్యలే. హృదయాన్ని మెలిపెట్టిన కథ ఇది. నల్లగొండ అంటేనే ఫ్లోరోసిస్. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఫ్లోరోసిస్ గ్రామాలు నల్గొండ జిల్లాలో ఉన్నాయి.

అట్లాంటి కంకణాలపల్లి గ్రామంలో ఉన్నత చదువులు చదివి, ఆదర్శ భావాలు కలిగిన యువకుడికి కేవలం లోరోసిస్ కారణంగా పళ్ళు గారపట్టాయి అన్న కారణం చేత పెళ్లి చూపుల్లో నచ్చిన అమ్మాయి తిరస్కరించడం నల్లగొండ పల్లెల యువకుల దైన్యస్థితికి అద్దం పడుతుంది. విషపు నీళ్లు కథలో మీ రెడ్డి ఈ అంశాలను చక్కగా చూపించారు. అక్కినేని లిటరరీ అవార్డు గోల్డ్ మెడల్, తెలుగు యూనివర్సిటీ పురస్కారం వంటి ఒకటి అరా అవార్డులు దక్కినా మేరెడ్డి యాదగిరి రెడ్డి కథలకు కథా సాహిత్యంలో రావలసినంత పేరు రాలేదనిపిస్తోంది. మేరెడ్డి కథల్లో గ్రామీణ జీవనం, రైతు జీవనం, మానవీయ బంధాలపై మరిన్ని పరిశోధనలు జరగాల్సి ఉంది


- డాక్టర్ సాగర్ల సత్తయ్య-7989117415

# కాళేశ్వరం.. కమిషన్.. కోర్టు..



రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై కమిషన్ వేసిందని... ఈ కమిషన్ ని వేదికను నిలిపివేయాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు హైకోర్టును ఆశ్రయించడంతో ఈ అంశం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో మరింత కాకను పుట్టించింది. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులు దాఖలు చేసిన ఈ పిటిషన్... నేడు విచారణకు వచ్చే అవకాశం ఉందని సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఘోష్ కమిషన్ ను నియమించింది. ఈ కమిటీ ఇటీవల విచారణ పూర్తి చేసి నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. త్వరలో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి... నివేదికపై చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు ఇటీవల వెల్లడించారు. మరి కొద్ది రోజుల్లో లేదా వారాల్లో అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కమిషన్ నివేదికపై చర్చ జరగనున్న క్రమంలో బీఆర్ఎస్ నేతలు హైకోర్టును ఆశ్రయించడం చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలపై కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించినప్పటి నుంచి కూడా బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడి చేస్తూనే ఉన్నారు. గతంలో కోర్టును ఆశ్రయించడం ద్వారా కమిషన్ ను మార్పించగలిగారు. ప్రస్తుత కమిషన్ జస్టిస్ ఘోష్ తన విచారణ పూర్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటెల రాజేందర్ తోపాటు అనేక మంది అధికారులను జస్టిస్ ఘోష్ విచారించారు. కమిషన్ నివేదికపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమిస్తున్న క్రమంలో బీఆర్ఎస్ నేతలు మరొక్కసారి హైకోర్టును ఆశ్రయించడం గమనార్హం. ఈ కమిషన్ నివేది కను నిలిపివేయాలని కోర్టులో బీఆర్ఎస్ నేతలు పిటిషన్ దాఖలు చేయడం విశేషం. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుగుతున్నప్పుడల్లా ఎదురుదాడి కి దిగిన బీఆర్ఎస్ నేతలు... నివేదిక పూర్తయిన తరువాత కూడా తమ పంథాను కొనసాగించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన జలాశయాలను ఆ పార్టీ బృందం ఇటీవల సందర్శించింది. ఈ ప్రాజెక్టులో భాగమైన ఒక ప్రాజెక్టు పిల్లర్లు బీటలు పడడానికి అక్కడ పేలుళ్లు జరిపి కుట్ర చేశారంటూ ఆ పార్టీ నేత లు ఎదురు దాడిని ప్రారంభించారు. అప్పట్లో జరిగిన పేలుడు సంఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించాలని ఆ సమయంలో ఆ ప్రాంతంలోని ఫోన్ సంభాషణలపై కూడా విచారణ జరపాలని కొత్త డిమాండ్ కు తెరలేపారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం ప్రత్యర్థులపై ఏదో ఒక కోణంలో కేసులు పెట్టడం వారిని అరెస్టు చేయడం జైళ్లలో పెట్టడం తరచూ చూస్తూనే ఉంటాం. ఇటువంటి కేసులు దీర్ఘకాలంగా కోర్టులలో విచారణ కొనసాగుతూ చివరికి కొట్టివేయడం లేదా శిక్షలు వేయడం జరుగుతుంది. కానీ, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలను ఇటువంటి రాజకీయ కక్షల పేరిట ఆరోపణలు చేస్తూ కుట్రలు చేస్తున్నారని చెప్పుకోవడమే విచారకరం. దాదాపు రూ. లక్ష కోట్ల విలువతో ప్రాజెక్టు నిర్మించినేను ఈ ప్రాజెక్ట్ ఆ కొద్ది నెలలకే పిల్లర్లు బీటలు వారితే... అందుకు కారణం సమీపంలో జరిగిన పేలుళ్ళంటూ ఆరోపణలు చేస్తూ... ప్రభుత్వం నిర్మించిన కమిషన్ ను ఆ పార్టీ నేతలు తప్పు పట్టడమే ఇక్కడ సందర్భం. రాజకీయ ప్రత్యర్థులను ఏదో రకంగా ఇబ్బంది పెట్టేందుకు కేసులు పెట్టడం అనేది సహజమే. కానీ బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నట్లుగా కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని కూడా రాజకీయ కక్ష సాధింపు చర్యలలో భాగమే అని చూడడం సరికాదు. వ్యవసాయానికి నీరు అందించడం కోసం ప్రాజెక్టులను నిర్మించే బాధ్యత ప్రభుత్వానిది. దేశంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణం జరిగినది. కానీ, ఇతర ప్రాజెక్టులతో పోల్చినప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన తీరు మొదటి నుంఛీ వివాదాస్పదంగానే సాగుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టుకు చరమగీతం పాడిన తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టింది. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ... పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అసెంబ్లీలో ప్రదర్శించిన చరిత్ర కూడా కేసీఆర్ కు ఉన్నది. కాళేశ్వరం ప్రాజెక్టు ను తానే డిజైన్ చేస్తున్నట్లు, చేసినట్లు కూడా అనేక సందర్భాల్లో కేసీఆర్ వెల్లడించారు. ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాజెక్టు నిర్మించారు. మూడు జలాశయాలను నిర్మించారు. మూడు దశల్లో కాళేశ్వరం నీటిని ఎత్తిపోయేడం ద్వారా రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందిస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన ఏడాదిలోపే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు బీటలు వారడం జరిగినది. ఈ జలాశయాలు నీటితో నింపడం ప్రమాదకరమని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్ డి ఎస్ ఏ) కూడా తన నివేదికలో పేర్కొన్నది. తెలంగాణ రాష్ట్రంలో 2023లో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ లోపాలపై విచారణకు కమిషన్ నియమించినది. ఈ కమిషన్ నివేదికను అడ్డుకునే క్రమంలోనే బీఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి సిద్ధమయ్యారు. ప్రాజెక్టు వద్ద పేలుళు జరిపారు... కుట్ర చేశారు... అంటూ తాజా ఆరోపణలు చేస్తున్నారు. దాంతోపాటు రాజకీయ కక్ష తోనే కమిషన్ ను నివేదించారని... ఈ నివేదిక నిలిపేయాలని హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుంది అన్నది రానున్న రోజుల్లో తేలనున్నది. ఇదిలా ఉంటే... కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలే విచిత్రంగా ఉన్నాయి. ప్రాజెక్టుకు బీటలు వారినది అందరికీ తెలిసినదే. మూడు పిల్లర్లు కుంగిపోయిన అంశాన్ని కూడా అందరూ గుర్తిస్తున్నదే. నిర్మాణంలో లోపానికి, ప్రాజెక్టు డిజైన్ లోపానికి ఇది స్పష్టమైన నిదర్శనం. అయినప్పటికీ బాంబులు పేల్చడం ద్వారా ఇది జరిగినది అంటూ ఆరోపించడమే విచిత్రం. బాంబులు పేలిస్తే కూల్చేంత... లోపంతో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగినదా? ఈ ప్రాజెక్టు బీటలు వారినది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే. ఒకవేళ వారి ఆరోపణ నిజమైతే అప్పట్లోని ప్రాజెక్టు భద్రత విభాగం ఏం చేస్తున్నట్లు? బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నట్లు వారి హయాంలో జరిగిన పేలుళ్లపై ఎందుకు అప్పట్లోనే విచారణ చేయలేదు? లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టు స్థానికులు జరిపే పేలుళ్ల కారణంగా బీటలు పడుతుందా? దీనిపై అప్పట్లో ఎలాంటి ఆరోపణ లు చేయని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడే ఎందుకు ఆరోపణ చేస్తున్నట్లు? ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ ను నియమించి ఉండకపోతే... పేలుళ్లను జరిపారని ఆరోపణలతో కూడిన అంశాన్ని బీఆర్ఎస్ నేతలు తెరపైకి తెచ్చే వారు కాదా? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే ప్రాజెక్టు పిల్లర్లు బీటలు వారి కృంగిపోయినం దున... అందుకు అన్ని రకాల బాధ్యతలు అప్పటి ప్రభుత్వము, నాటి అధికారులే వహించాలన్న ప్రాథమిక, కనీస సూత్రాన్ని, ధర్మాన్ని కూడా ఆ నేతలు విస్మరిస్తున్నారు. రాజకీయ కుట్రతో తమపై వేధింపులు చేస్తున్నారంటూ పసలేని కొత్త వాదనను తెరమీదకు తెచ్చారు. బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన పిటిషన్ పై ఇటువంటి ప్రాథమిక వాదనలు జరగకుండానే... కమిషన్ నివేదిక నిలిపిస్తుంద ని భావించాలా?. కమిషన్ నివేదికపై హైకోర్టులో సమగ్రం గా చర్చించే అవకాశాన్ని బీఆర్ఎస్ నేతలే కల్పించడం విశేషం. వారి ఆలోచన రీతికి తార్కాణం.


బాశెట్టి శ్రావణ్ కుమార్,
సీనియర్ జర్నలిస్ట్.

# భక్తిరస భరితం శ్రీ కృష్ణ తత్వం



కన్నయ్య ఎప్పుడూ అమ్మ యశోద దగ్గర చేరి "తల దువ్వి పింఛం పెట్టవే! ఓ యమ్మా! నన్ను గోపాల కృష్ణుడనవే!" అని అడుగుతూ ఉండేవాడు. అప్పుడు యశోదమ్మ "కన్నా! నీవు చక్కగా పాలు త్రాగితే నీ కురులు ఒత్తుగా ఎదుగుతాయి. అప్పుడు నీకు చక్కగా జుట్టు దువ్వి, పింఛం పెడతాను. చక్కగా పాలు త్రాగు." అంటూ బుజ్జగించేది! అలా అమ్మ కరస్పర్శా మృతంతో ఒత్తుగా పెరిగి, మెడ మీద దోబూచులాడే కన్నయ్య కురులు తల దువ్వి నెమలి పింఛం పెట్టేలా ఎదిగాయి.

**అహం వీడితే అంతా భక్తి భావనే..**

శిరస్సున నెమలి పింఛంతో, నుదుట కస్తూరి తిలకంతో, ధగద్ధగాయమాన మణిహారాలతో, కనకాంబరధారియై, ఒక చేత గోవులను కాచే కర్రతో, నడుమున చిరుగాలికి కదిలే ఎరుపు కుచ్చుల పిల్లన గ్రోవితో ఆ పురుషోత్తముడు మూర్తి దాల్చిన గోపాలుడై గోగణాన్ని రక్షిస్తున్నాడు. జన్మాంతర పుణ్యం పండిన ఆ గోపాలురు తమ సర్వస్వాన్నీ కృష్ణ సాన్నిధ్యంలో అర్పణ చేసుకున్నారు. అక్కడ 'అహం' లేదు. అంతా పరమాత్మ భావనే.యమునా నదీ సైకతాల్లో ఆడి, పాడి, అలసి సొలసి చెట్ల క్రింద అంతా చేరగిల పడితే, పొన్నమాను కొమ్మ మధ్యన కూర్చుని, కన్నయ్య పిల్లనగ్రోవిని ఊదడం మొదలు పెట్టేవాడు. ఆ మురళీ గానంలో జగత్తు రసమయం అయిపోయేది. గోపబాలకులు కొందరు ఆ కృష్ణ పాదాల దగ్గర జారగిలపడి, కొందరు పాదాలు పట్టుకుని, కొందరు తన్మయంతో, ఆర్తితో చేతులు చాచి ఆ రసమయ జగత్తులో ఓలలాడుతూ ధన్యులు అవుతున్నారు. గోవులు మోరలు ఎత్తి, అరమోడ్పు కన్నులతో గోవిందుని చూస్తూ, మురళీ గాన రసాస్వాదనలో దేహాలు పులకించి, ఆపలేని చేపుతో, పాలధారలతో పృథ్వికి అభిషేకం చేస్తున్నాయి. లేగదూడలు గోమాతలు స్రవించే పాలను త్రాగాలన్న తలపే లేక, చెవులు రిక్కించి, నాదోపాసకుల్లా తోకలు ఎత్తి కన్నయ్య ముఖంలోకి తన్మయత్వంగా చూస్తున్నాయి. ఆ మాధవుని ముఖతః జాలువారే ఆ నాదరస వాహిని ప్రాణికోటి జన్మాంతర కర్మల భవబంధాలను పటాపంచలు చేస్తున్నది. అంతా తేజోమయం, రసమయం.

**సమర్పణతో పరమాత్మ దర్శనం..**

కొంతసేపటికి సృష్టికే రసపుష్టి కలిగించే వేణుగాన లహరి ఆగింది. అందరికీ బాహ్య స్మృతి కలిగింది. ఆకలి దప్పులు తెలిశాయి. అప్పటి వరకు పరమాత్మతో రమించిన ఆ మనుస్సులకు మరల మాయా మోహం క్రమ్మింది- "కృష్ణయ్యా! ఆకలి వేస్తున్నది చల్ది తిందాం రావా!" అని ఆహ్వానించారు. అష్టవిధ క్రియలతో భువనాండాన్నీ లక్షణాంగములుగా పుట్టించే ఆ బ్రహ్మాండ భాండోదరుడు, భక్త జన మందారుడు జన్మ జన్మల పుణ్యరాశు లైన ఆ గోపాలురు ఆర్తితో సమర్పించిన నివేదన కు పరమానందం చెందాడు. సమర్పణ తప్ప వేరెరుగని ఆ గోప బాలుర ఆకులలోని చల్దినీ, చల్ల మిరపకాయలనూ నానారస సమన్వితంగా స్వీకరించాడు. గోవిందుని సాహచర్యంలో గోకులం, గోగణం కూడా దినమొక క్షణంగా వెళ్ళ దీస్తున్నాయి. గోధూళి వేళ అయిన దగ్గర నుండి కన్నయ్య కోసం యశోద ఎదురు చూస్తున్నది. కనుచీకటి పడుతున్నది. అడవిన తిరిగి, ఎండలో ఆడి, యమునలో నాని, అలసి సొలసి వసివాడి వచ్చే తన బిడ్డను జాలితో, ప్రేమతో అక్కున చేర్చుకొని బుగ్గలు పుణికి ముద్దు పెట్టుకున్నది. లోనికి తీసుకొని వెళ్ళి మందోష్ణజలంతో స్నానం చేయించింది. చందన లేపనం పూసింది. ఆ మేటి తండ్రి అలకల తడిని సాంబ్రాణి ధూపంతో అల్లార్చింది. జున్నుతో, వెన్నతో, పరమాన్నాలతో, పనస తొనలతో పసిడి గిన్నెలో పుష్టిగా, తుష్టిగా భోజనం పెట్టింది. జిడ్డు మూతిని కొంగుతో తుడిచింది.

ఊయల మంచం మీద మెత్తని పానుపు వేసి కన్నయ్యను మురిపెంగా పడుకోపెట్టింది. కన్నయ్య తలను నెమ్మదిగా నిమురుతూ, ఎన్ని జన్మల పుణ్యమో తన కొంగు బంగారం అయిందని మురిసిపోతూ ఊయలను ఊపసాగింది. రాజీవ లోచనుడు కనులను నెమ్మదిగా అరమూతలు వేశాడు. బిడ్డ నిద్రించాడనుకున్నది అమ్మ యశోద. కానీ సృష్టిలో తనను తాను బందీ చేసుకున్న ఆ బాలపరమాత్మకు నిద్ర ఎక్కడిది? అయినా ఎందరో తల్లులు, ఎందరో భక్తులు ప్రతి నిత్యం ఆ పరమాత్మకు సమర్పణ చేసే భక్తి ఉపచారాలు ఇవే. ఆ తల్లి యశోదలా, ఆ గోపబాలకుల్లా, పరమాత్మను నిత్యం లాలించి పాలించే ఇంట్లో దీపకళికల్లాంటి పసివాళ్ళు, అనంత రూపుడైన పరమాత్మకు ప్రతిరూపాల్లా నట్టింట నడయాడతారనేది తరతరాల భారతీయ సంప్రదాయపు భక్తి ఒరవడి. అదే అందరికీ అవశ్యం ఆచరణీయం. ఇహపరాలకు ప్రథమ సోపానం.

చౌడూరి నరసింహారావు


సాహిత్య, సామాజిక, ఆధ్యాత్మిక విశ్లేషకులు, ప్రవచన కర్తలు

# మను భాకర్‌కు కాంస్యం..
## ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్

షిమ్కెంట్(కజకిస్థాన్): ఏషియన్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల అద్భుత ప్రదర్శన కొనసాగుతున్నది. పోటీల రెండో రోజైన మంగళవారం జరిగిన మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో డబుల్ ఒలింపియన్ మను భాకర్ కాంస్య పతకంతో మెరిసింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన ఫైనల్లో మను భాకర్ 219.7 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. ఇదే విభాగంలో క్వియాన్కె మా(చైనా, 243.2), జిన్ యాంగ్(కొరియా, 241.6) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. మహిళల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్‌లోనూ మను భాకర్(583), పాలక్(573), సురుచిసింగ్(574)తో కూడిన భారత త్రయం కాంస్యం ఖాతాలో వేసుకుంది. మరోవైపు మహిళల జూనియర్ పిస్టల్ ఈవెంట్‌లో యువ షూటర్ రశ్మిక సెహగల్ 241.9 పాయింట్లతో స్వర్ణంతో మెరిసింది. అదే దూకుడు కొనసాగిస్తూ టీమ్‌ఈవెంట్‌లోనూ




రశ్మిక(582), వంశిక చౌదరీ (573), మోహిని సింగ్(565)త్రయం పసిడి కైవసం చేసుకుంది. టోర్నీలో ఇప్పటి వరకు భారత్ ఐదు స్వర్ణాలు సహా రెండు రజతాలు, నాలుగు కాంస్య పతకాలతో కొనసాగుతున్నది.

# కెప్టెన్ గా సూర్యకుమార్ యాదవ్..
## ఆసియా కప్ టీం ఇదే!

2025: ఆసియా కప్ కోసం బీసీసీఐ 15 మందితో కూడిన భారత జట్టును ప్రకటించింది. టీ20 కెప్టెన్?గా సూర్యకుమార్ యాదవ్ ను కొనసాగించగా.. శుభ్‌మన్ గిల్ కు వైస్ కెప్టెన్ బాధ్యతలను అప్పగించింది. ఇంగ్లాండ్ తో జరిగిన టెస్టు సిరీస్ లో కెప్టెన్సీలో ఆకట్టుకున్న గిల్ కు టీ20ల్లో కూడా వైస్ కెప్టెన్ గా బాధ్యతలను అప్పగించింది. బీసీసీఐ ప్రకటించిన ఆసియా కప్ టీ20 ఆటగాళ్ల పూర్తి జాబితా ఇదే..భారత జట్టు:సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (ఉప కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్.




# ఈసారి ఆసియా కప్ మాదే..
## బంగ్లా బ్యాటర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్!

ఆసియా కప్ 2025 సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈ వేదికగా జరగనుంది. భారత్ వద్దే ఆతిథ్య హక్కుల ఉన్నా.. గతంలో పాకిస్థాన్‌తో చేసుకున్న ఒప్పదం కారణంగా తటస్థ వేదికలో టోర్నీ జరగనుంది. సెప్టెంబర్ 9న అఫ్ఘనిస్థాన్, హాంకాంగ్ పోరుతో ట్రోఫీ ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 11న బంగ్లాదేశ్ తన మొదటి మ్యాచును హాంకాంగ్‌తో తలపడనుంది. టోర్నీ కోసం 20 మంది ఆటగాళ్లతో కూడిన ప్రిలిమినరీ జట్టును బీసీబీ ప్రకటించింది. మొదటి టైటిల్ కొట్టాలనే లక్ష్యంతో త్వరలోనే యూఏఈలో ఒక ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయనుంది. టోర్నమెంట్‌కు కౌంట్‌డౌన్ మొదలైన నేపథ్యంలో బంగ్లా బ్యాటర్ జకీర్ అలీ అనిక్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. టైటిల్ లక్ష్యంగా తాము బరిలోకి దిగ్గుతున్నామని చెప్పాడు.బంగ్లాదేశ్ మిడిల్ ఆర్డర్ బ్యాట్స్‌మన్ జాకీర్ అలీ తాజాగా విలేకరులతో మాట్లాడుతూ 'డ్రెస్సింగ్ రూమ్ వాతావరణం సానుకూలంగా ఉంది. ఖచ్చితంగా ఈసారి ఛాంపియన్ అవ్వాలనే లక్ష్యంతో మేము ఆసియా కప్‌కు వెళ్తున్నాము. వ్యక్తిగతంగా నేను టోర్నీ గెలవడానికే వెళ్తున్నా. ఛాంపియన్‌గా నిలుస్తామని డ్రెస్సింగ్ రూమ్‌లోని ప్రతి ఒక్కరూ నమ్మకంగా ఉన్నారు. ప్రతి ఒక్కరూ బాగా శ్రమిస్తున్నారు. మేము ఏ జట్టును తేలికగా తీసుకోము. మా ప్రణాళిక ఎల్లప్పుడూ ఒకేలా ఉంటుంది. మేము మా స్వంత శైలిలో క్రికెట్ ఆడుతాం. ప్రతి జట్టుతోనూ ఒకేలా ఆడతాము. మైదానంలో బాగా రాణించగలిగేలా మేము సిద్ధం అవుతాము. ఈసారి ఆసియా కప్ మాదే అనే నమ్మకం ఉంది' అని చెప్పాడు.27 ఏళ్ల జాకీర్ అలీ ఇప్పటివరకు 33 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో 571 పరుగులు చేశాడు. అతని సగటు 27.19గా ఉండగా.. అత్యధిక స్కోరు 72 నాటౌట్. శ్రీలంక, హాంకాంగ్, ఒమన్‌లతో పాటు బంగ్లాదేశ్ గ్రూప్ బీలో ఉంది. సెప్టెంబర్ 9న అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో




హాంకాంగ్‌తో బంగ్లాదేశ్ టైటిల్ వేటను ప్రారంభిస్తుంది. కెప్టెన్ లిట్టన్ దాస్ నాయకత్వంలో బంగ్లా బరిలోకి దిగనుంది. తాజాగా శ్రీలంక, పాకిస్థాన్‌లతో జరిగిన టీ20 సిరీస్‌లు గెలిచి మంచి ఫామ్‌లో ఉంది. టోర్నీలో గ్రూప్ స్టేజ్, సూపర్ 4 అనంతరం ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# ఆసియా కప్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు దక్కని చోటు..
## చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ రెస్పాన్స్ ఇదే..!



సెప్టెంబర్‌లో యూఏఈ వేదికగా జరుగనున్న ఆసియా కప్ కోసం 15 మంది సభ్యుల భారత జట్టును బీసీసీఐ గురువారం ప్రకటించింది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత జట్టు ఈ టోర్నమెంట్‌లో ఆడనున్నది. శుభ్‌మన్ గిల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆసియా కప్ వచ్చే నెల 9 నుంచి మొదలుకానుండగా.. టీమిండియా తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న ఆడుతుంది. అయితే, సీనియర్ బ్యాట్స్‌మెన్ శ్రేయాస్ అయ్యర్‌కు బీసీసీఐ మళ్లీ చోటు కల్పించకుండా మొండి చేయి చూపింది. టీ20 జట్టులో తప్పనిసరిగా అయ్యర్‌కు చోటు దక్కుతుందని అంతా భావించారు. బీసీసీఐ నిర్ణయం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఐపీఎల్‌లో శ్రేయాస్ బ్యాట్‌తో ఆకట్టుకున్నాడు. కెప్టెన్సీలో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ వరకు నడిపించాడు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో జట్టును ప్రకటించారు. అయితే, అయ్యర్‌కు ఎందుకు చోటు కల్పించలేదన్న ప్రశ్నించగా.. అగార్కర్ మాట్లాడుతూ యశస్వీ జైస్వాల్ విషయంలో ఇది దురదృష్టకమని వ్యాఖ్యానించాడు. అయ్యర్ విషయంలో ఇదే పరిస్థితి అని చెప్పారు. అయ్యర్‌కు చోటు కోసం జట్టులో నుంచి ఎవరిని తప్పించాలని ప్రశ్నించాడు. ఈ విషయంలో శ్రేయస్ అయ్యర్ తప్పిదం లేదని, తమ తప్పు కూడా లేదని చెప్పుకొచ్చాడు. అయ్యర్, జైస్వాల్ జట్టులో తప్పనిసరి పరిస్థితుల్లో చోటు కోల్పోవాల్సి వచ్చిందన్నాడు. యశస్వి జైస్వాల్ అవకాశం కోసం వేచి చూడడం దురదృష్టకరమని.. అభిషేక్ శర్మ ఓపెనర్‌గా అద్భుత ప్రదర్శన కనబరడంతో పాటు జట్టుకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్ లభిస్తుందన్నాడు. తమకు 15 మంది ఆటగాళ్లను మాత్రమే ఎంపిక చేసుకునే అవకాశం ఉందని చెప్పుకొచ్చాడు. ఇంకా జట్టులోకి ఎక్కువ మందిని తీసుకునే అవకాశం ఉంటే.. జట్టులో చేర్చుకునే వాళ్లమని స్పష్టం చేశారు.

# దిగొస్తున్న పుత్తడి



న్యూఢిల్లీ, ఆగస్టు 19: బంగారం మరింత దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు దిగొస్తున్నాయి. ఢిల్లీలో తులం రూ.500 తగ్గి రూ.1,00,420గా నమోదైంది. అలాగే 99.5 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల ధర కూడా రూ.450 తగ్గి రూ.1,00,050 గా నమోదైంది. అమెరికా-ఉక్రెయిన్ దేశాల అధినేతల మధ్య చర్చలు జరుగుతుండటం వల్లనే పసిడి ధరలు దిగొచ్చాయని బులియన్ విశ్లేషకులు వెల్లడించారు.వెండి ధరలు బాగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ. 1,000 తగ్గి రూ.1.14 లక్షలుగా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,337.92 డాలర్లు, వెండి 38.09 డాలర్ల వద్ద ట్రేడవుతున్నది.


# నాలుగో రోజూ అదే జోరు

ముంబై, ఆగస్టు 19: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజూ లాభాల్లో ముగిశాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు మదుపరుల నుంచి లభించిన మద్దతుతోపాటు జీఎస్టీ సంస్కరణలు, అంతర్జాతీయంగా రాజకీయ అనిశ్చిత పరిస్థితులు చక్కబడుతుండటంతో సూచీలు భారీగా పుంజుకున్నాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 370.64 పాయింట్లు అందుకొని 81,644.39 పాయింట్ల వద్ద ముగిసింది.మరో సూచీ నిఫ్టీ 103.70 పాయింట్లు ఎగబాకి 25 వేల పాయింట్లకు చేరువైంది. చివరకు 24,989.65 వద్ద స్థిరపడింది. సూచీల్లో అత్యధికంగా 3.5 శాతం ఎగబాకి టాటా మోటర్స్ టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు అదానీ పోర్ట్స్ 3.16 శాతం, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.82 శాతం చొప్పున ఎగబాకాయి.



# మొబైల్స్‌పై జీఎస్టీ 5 శాతమే వేయాలి..
## కేంద్ర ప్రభుత్వానికి ఐసీఈఏ విజ్ఞప్తి


న్యూఢిల్లీ, ఆగస్టు 19: మొబైల్ ఫోన్లు, వాటి విడిభాగాలపై వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను 5 శాతానికి తగ్గించాలని భారతీయ సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) మంగళవారం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం 18 శాతం పడుతుండగా.. ఇది చాలా భారంగా ఉందని పేర్కొన్నది. జీఎస్టీ స్లాబుల సంఖ్యను 4 నుంచి 2కు తగ్గించేందుకు మోదీ సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఐసీఈఏ పై విధంగా కోరుతున్నది. కాగా, ప్రస్తుతం రోజువారీ వినియోగ ఉత్పత్తులపై 5 శాతం, స్టాండర్డ్ గూడ్స్‌పై 12 శాతం, ఎలక్ట్రానిక్స్-సర్వీసెస్‌పై 18 శాతం, లగ్జరీ-హానికర ఉత్పత్తులపై 28 శాతం జీఎస్టీ పడుతున్నది. అయితే వీటిలో 12, 28 శాతం రేట్లను తొలగించి.. 5, 18 శాతం రేట్లకే జీఎస్టీ విధానాన్ని పరిమితం చేయాలని భావిస్తున్నారు.12 శాతం స్లాబులోని 99 శాతం గూడ్స్‌ను 5 శాతంలోకి, 28 శాతం స్లాబులోని 90 శాతం గూడ్స్‌ను 18 శాతంలోకి మార్చనున్నట్టు తెలుస్తున్నది. అయితే 5, 18 శాతం స్లాబుల్లో ఇప్పుడున్న వస్తూత్పత్తులపై పన్ను భారం ఇకపైనా అలాగే ఉంటుందని సమాచారం. దీంతో మొబైల్ ఫోన్లపై పన్నును తగ్గించాలని, దాన్ని 5 శాతం స్లాబులోకి



మార్చాలని ఐసీఈఏ కోరుతున్నది. నేటి డిజిటల్ యుగంలో విద్య, ఆరోగ్య సంరక్షణ, ఆర్థిక సేవలు, పాలనాపరమైన అంశాల్లో మొబైల్ ఫోన్ నిత్యవసర వస్తువుగా మారిందని, పన్ను భారాన్ని తగ్గించాలని ఐసీఈఏ చైర్మన్ పంకజ్ మహిం ద్రు అంటున్నారు. కాగా, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో వచ్చే నెల జీఎస్టీ కౌన్సిల్ భేటీలో ఇది తేలనున్నది.

# విస్తరణ బాటలో మోంట్రా ఎలక్ట్రిక్

హైదరాబాద్: మురుగప్పా గ్రూప్‌నకు చెందిన క్లీన్ మొబిలిటీ సంస్థ మోంట్రా ఎలక్ట్రిక్.. హైదరాబాద్‌కు తన కార్యకలాపాలు విస్తరించింది. ఇందులో భాగంగా సోమవారం నాడిక్కడ ఎలక్ట్రిక్ స్మాల్ కమర్షియల్ వెహికల్ (ఈ-ఎససీవీ) కోసం ప్రత్యేక డీలర్‌షిపను ప్రారంభించింది. శ్రీరామ్ హర్ష భాగస్వామ్యంలో ఏర్పాటు చేసిన ఈ డీలర్‌షిప్ కేంద్రాన్ని టీఐ క్లీన్ మొబిలిటీ (మోంట్రా ఎలక్ట్రిక్) చైర్మన్ అరుణ్ మురుగప్పన్, ఎండీ జలజ్ గుప్తా, హర్ష గ్రూప్ చైర్మన్ హర్షవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జలజ్ గుప్తా మాట్లాడుతూ.. వాణిజ్య ఎలక్టిక్ వాహన (ఈవీ) మార్కెట్లలో హైదరాబాద్ కీలకంగా ఉండటమే కాకుండా లాజిస్టిక్ హబ్‌గా ఎదుగుతోందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్‌లో తొలి షోరూమ్‌ను ప్రారంభించామని, ఈ షోరూమ్‌లో మోంట్రా ఎలక్ట్రిక్ ఏవియేటర్ శ్రేణి వాహనాలు అందుబాటులో ఉంటాయన్నారు. కాగా విస్తరణలో భాగంగా రానున్న రోజుల్లో హర్ష గ్రూప్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నంలలో డీలర్‌షిపలను ఏర్పాటు చేయనున్నట్టు గుప్తా చెప్పారు.



# మార్కెట్‌కు జీఎసటీ జోష్

ముంబై: జీఎస్‌టీ రేట్లు తగ్గించనున్నట్లు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ ప్రకటించడంతోపాటు ఎస్ అండ్ పీ 18 ఏళ్ల తర్వాత భారత పరపతి రేటింగ్‌ను పెంచడం స్టాక్ మార్కెట్ వర్గాల్లో భారీ ఉత్సాహాన్ని నింపింది. జీఎసటీ రేట్ల తగ్గుదలతో భారీగా లబ్ది పొందనున్న వాహనం, వినియోగ రంగాల షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్ల పోటెత్తించడంతో ప్రామాణిక ఈక్విటీ సూచీలు సోమవారం ఉవ్వెత్తున ఎగిశాయి. సెన్సెక్స్ ఒక దశలో 1,168.11 పాయింట్లు పెరిగి 81,765.77 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. మధ్యాహ్నం నుంచి కాస్త తగ్గిన సూచీ చివరకు 676.09 పాయింట్ల లాభంతో 81,273.75 వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 390 పాయింట్లు పెరిగి 25,000 స్థాయిని అధిగమించినప్పటికీ, చివరికి 245.65 పాయింట్ల వృద్ధితో 24,876.95 వద్ద స్థిరపడింది. ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ ఒక్కరోజే రూ.6.71 లక్షల కోట్లు పెరిగి రూ.450.96 లక్షల కోట్లకు చేరుకుంది.




# కస్టమర్లకు జియో షాక్




న్యూఢిల్లీ, ఆగస్టు 19: దేశీయ టెలికాం దిగ్గజం రిలయన్స్ జియో కస్టమర్లకు షాకిచ్చింది. ఎంట్రీ లెవల్ రూ.249 ప్లాన్‌ను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించింది. ఈ ప్లాన్ కింద రోజుకు 1 జీబీ డాటాను అందిస్తున్నది. దేశవ్యాప్తంగా డాటా వినిమయం భారీగా పెరిగిన నేపథ్యంలో తక్కువ డాటా ప్లాన్‌ను ఎత్తివేసిఈ స్థానంలో రోజుకు 1.5 జీబీల డాటా ప్యాక్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నది.ఇతర టెలికాం సంస్థలైన ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు 28 రోజుల కాలపరిమితితో రూ.299 ప్లాన్‌ను ఆఫర్ చేస్తున్నాయి. కానీ, జియో ఇప్పటి వరకు రూ.249 ప్లాన్‌ను అందిస్తుండగా, దీనిని ఎత్తివేస్తున్నది. ఎయిర్ టెల్ కూడా ఈ ప్లాన్‌ను ఎత్తేసింది.

# యాపిల్ కళ్లు చెదిరే డీల్..
## బెంగళూరు కార్యాలయానికి రూ.1,000 కోట్లు అద్దె..!

భారత్‌లో ఐఫోన్ల తయారీని భారీగా పెంచడంపై దృష్టి సారించిన దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ సంస్థ.. తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. దేశీయంగా ఐఫోన్ ఉత్పత్తిని పెంచనున్నట్లు ఇప్పటికే యాపిల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే తాజాగా బెంగళూరులో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది.డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్ కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్ లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది. 9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిం



## తేజ సజ్జా మిరాయి సినిమాకు హిందీలో రిలీజ్ చేస్తుందెవరో తెలుసా..?



హనుమాన్ ఫేం తేజ సజ్జా సిల్వర్ స్క్రీన్‌పై మరోసారి మ్యాజిక్ చేసేందుకు మిరాయి సినిమాతో రాబోతున్నాడని తెలిసిందే. ఈ పాన్ ఇండియా అడ్వెంచరస్ సినిమాకు కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నాడు. ఢిల్లీ భామ రితికా నాయక్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనున్న నేపథ్యంలో ఈ మూవీకి సంబంధించి ఇప్పటికే ప్రమోషన్స్ షురూ అయ్యాయి.

ఈ చిత్రాన్ని తెలుగు, హిందీతోపాటు పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. కాగా ఈ మూవీకి సంబంధించి మేకర్స్ ఆసక్తికర అప్‌డేట్ అందించారు. మిరాయిని హిందీలో ఎవరు విడుదల చేస్తున్నారో తెలుసా..? పాపులర్ బీటౌన్ ప్రొడక్షన్ హౌజ్ కరణ్ జోహార్ కంపెనీ ధర్మ ప్రొడక్షన్స్ హిందీలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ నేపథ్యంలో సినిమాపై క్రేజ్ మరింత పెరగడమే కాదు.. థియేటర్ల సంఖ్య కూడా భారీగానే పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నట్టు తెలిసిపోతుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో మేకర్స్ జెట్ స్పీడ్‌లో ప్రమోషన్స్ కొనసాగిస్తున్నారు. ప్రత్యేకంగా ఉత్తరాదిన ప్రమోషన్స్ జోరుగా కొనసాగుతున్నాయి. మిరాయి చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని వస్తున్న వార్తలపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే షేర్ చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# సినిమా..

## త్వరలో నాకు జరిగిన అన్యాయాలని బహిర్గతం చేస్తా..

### పెద్ద యుద్ధాలు జరుగుతాయంటూ ఉదయభాను



తెలుగమ్మాయి అయిన ఉదయభాను సంచలన వ్యాఖ్యలతో హాట్ టాపిక్ అయింది. ఎప్పటికప్పుడు తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పే ఈ యాంకర్ ఇటీవల త్రిబాణధారి బార్బరిక్ సినిమాపై ప్రమోషన్స్ లో పాల్గొని ఇండస్ట్రీలో యాంకర్‌లకు ఎదురవుతున్న అసమానతలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇటీవల "ఓ భామ అయ్యో రామ" ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ, ఇండస్ట్రీలో కొన్ని గ్రూపులు యాంకరింగ్‌ను సిండికేట్‌లా మార్చేశారని ఉదయభాను వ్యాఖ్యానించారు. అయితే ఆ వ్యాఖ్యలపై నానా రకాల విమర్శలు వచ్చాయి. కొందరు ఆమెకి అవకాశాలు లేక అలా అన్నారని, మరికొందరు వార్తలలో నిలవడం కోసం అలా మాట్లాడారని అభిప్రాయపడ్డారు. తాజాగా దానిపై క్లారిటీ ఇస్తూ.. "ఆ రోజు నేను జోక్‌గా అన్నా కూడా అది అబద్ధం కాదు. ఈ రంగంలో నాకు ఎదురైన అనుభవాలే నన్ను అలా మాట్లాడేలా చేశాయి. ఎన్నో సార్లు ఈవెంట్‌కు రెడీ అయ్యి వెళ్లాక, ఆ ఛాన్స్ వేరొకరికి వెళ్లిందని తెలిసి వెనక్కి వచ్చాను. కొన్ని ఛానల్స్ నన్ను అడిగి డేట్స్ తీసుకున్నారు, తర్వాత ఎలాంటి సమాచారం లేకుండానే ప్రాజెక్ట్ నుంచి తీసేశారు. తనపై "హైయెస్ట్ పెయిడ్ యాంకర్" అనే ట్యాగ్ వేసినప్పటికీ వాస్తవ పరిస్థితి వేరని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటికొచ్చి చూస్తే, ఎన్ని చెక్కులు బౌన్స్ అయ్యాయో తెలుస్తుంది. ఇది షో ఆఫ్ కాదు, నిజం. తను ఎప్పుడూ సెలెక్టివ్ గా ఉన్నానని,

చిన్న ఇంటర్వ్యూలు చేస్తే తనతో పాటు ఉన్న చిన్న యాంకర్ల భవిష్యత్తును దెబ్బతీయడం అవుతుందని, అందుకే అవి ఒప్పుకునే దానిని కాదని ఉదయ భాను పేర్కొంది. ఇండస్ట్రీలో తనపై జరిగిన అన్యాయాలన్నీ త్వరలో బహిరంగంగా చెబుతాను అని ఉదయభాను వెల్లడించారు. ఆ రోజు వచ్చినప్పుడు పెద్ద పెద్ద యుద్ధాలే జరుగుతాయి. కానీ నేను మాట్లాడేది ఎవరిని తక్కువ చేయడం కోసం కాదు. వచ్చే తరం కొద్దిపాటి అవగాహన కోసం. తన అభిప్రాయాల్లో ఉండే తాత్వికత (ఫిలాసఫీ) తన చదువుల్లో మాత్రమే కాకుండా, కెరీర్ నేర్పిన జీవిత పాఠాల వలన ఏర్పడిందని చెప్పారు. అందుకే ప్రస్తుతం ఒక పుస్తకాన్ని రాస్తున్నట్లు తెలిపారు.

## వెయ్యి కోట్ల కల.. కూలీతో కూడా సాధ్యం కానట్టేనా?



రూ.1000 కోట్ల క్లబ్ లో తమ చిత్రం నిలవాలని భారతీయ సినీ పరిశ్రమలో ప్రతి స్టార్ హీరో, దర్శకుడు, నిర్మాత కలలు కనడం సహజం. దంగల్, బాహుబలి 2, కేజీఎఫ్ 2, ఆర్ఆర్ఆర్, పఠాన్, జవాన్, కల్కి 2898 ఏ.డి., పుష్ప 2 వంటి చిత్రాలు ఇప్పటికే ఈ ప్రతిష్ఠాత్మక క్లబ్‌లో చేరాయి. వీటిలో సగం టాలీవుడ్‌కు చెందినవే కావడం విశేషం. తెలుగు సినిమా ఇండస్ట్రీ సత్తా చాటుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపుతుండగా, మూడు బాలీవుడ్ సినిమాలు, శాండల్‌వుడ్‌కి చెందిన ఒక చిత్రం వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరింది. అయితే కోలీవుడ్ మాత్రం ఇప్పటికీ వెయ్యి కోట్ల క్లబ్‌కి దూరంగానే ఉంది. ఇటీవల సూర్య నటించిన భారీ బడ్జెట్ మూవీ కంగువా విడుదలైంది. మేకర్స్ ఈ సినిమాను "కోలీవుడ్ బాహుబలి"గా పుష్ చేయడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. కానీ ఆ అంచనాలకు సినిమా అనుగుణంగా రాకపోవడంతో అది నిరాశనే మిగిల్చింది. ఇక ఆ తర్వాత అందరి దృష్టి రజనీకాంత్ – లోకేష్ కనగరాజ్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'కూలీ' మూవీపై పడింది. అగస్టు 14న పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన ఈ గ్యాంగ్‌స్టర్ డ్రామాకు ముందస్తు బుకింగ్స్ అదిరిపోయే స్థాయిలో జరిగాయి. విడుదలకు ముందే వంద కోట్ల మార్క్ దాటి హైప్ క్రియేట్ చేసింది. అంతా కూడా ఇది కోలీవుడ్ మొదటి రూ.1000 కోట్ల మూవీ అవుతుంది అనే ఆశలతో ఉన్నారు. అయితే ఇప్పుడు పరిస్థితి తేడాగా మారింది. ట్రేడ్ అనలిస్టుల అంచనాల ప్రకారం 'కూలీ' బాక్సాఫీస్ కలెక్షన్లు రూ.500 నుంచి రూ.600 కోట్లు మధ్యే ఆగే అవకాశం కనిపిస్తోంది. రూ.1000 కోట్ల టార్గెట్ సాధించడం చాలా కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ స్థాయి విజయాన్ని సాధించాలంటే కేవలం తమిళనాడు మార్కెట్‌తో సరిపోదు. హిందీ మార్కెట్‌లో బలమైన అడుగు వేసేలా, అన్ని భాషల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే కంటెంట్ అవసరం. బాహుబలి, ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్, కల్కి సినిమాలు ఈ స్థాయిలో పాన్ ఇండియా లెవెల్‌లో రెస్పాన్స్ అందుకున్నాయి. కానీ కోలీవుడ్ ప్రాజెక్టులు ఇప్పటివరకు ఆ రేంజ్ రీచ్ కాలేకపోయాయి. ప్రస్తుతం 'కూలీ'పై ఆశలు తగ్గిపోవడంతో, కోలీవుడ్ సినిమా పరిశ్రమకు వెయ్యి కోట్ల క్లబ్‌కి సంబంధించిన కల ఇంకా కలగానే మిగిలిపోతుందా అనే సందేహాలు నెలకొన్నాయి.

## రామయాణంలో నాది హనుమత్ పాత్ర



బాలీవుడ్ నుంచి మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్‌లలో ఒకటి 'రామాయణ' దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రాబోతున్న ఈ చిత్రం 45కి పైగా భాషల్లో విడుదల కాబోతుంది. ఇక ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటించబోతుండగా.. సాయిపల్లవి సీత పాత్రలో నటిస్తుంది. రావణుడిగా కన్నడ స్టార్ హీరో యష్. హనుమంతుడిగా సన్నీ డియోల్, లక్ష్మణుడిగా రవి దూబే తదితరులు నటించబోతున్నారు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి తాజాగా ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు నటుడు సన్నీడియోల్. ఈ చిత్రంలో హనుమంతుడి పాత్ర పోషిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఈ రోల్ చాలా సరదాగా అల్లరిగా ఉండడంతో పాటు– ఉత్సహాంగా ఉంటుందని సన్నీ తెలిపాడు. నా పాత్రకు సంబంధించి త్వరలోనే షూటింగ్ ప్రారంభంకానుంది. ఇలాంటి పాత్రలు చాలా సవాలుతో కూడుకున్నవని అందులో పూర్తిగా లీనమై నటించాలని సన్నీ అభిప్రాయపడ్డారు. ప్రేక్షకులకు ఒక గొప్ప సినిమాటిక్ అనుభూతిని పంచడానికి చిత్రబృందం నిరంతరం శ్రమిస్తోందని ఆయన తెలిపారు. హాలీవుడ్ సినిమాల స్థాయికి ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రామాయణం లాంటి మహాకావ్యాన్ని ఎన్నిసార్లు తెరకెక్కించినా కొత్తగానే ఉంటుందని, ఈ సినిమాతో ప్రపంచమంతా రామాయణం గొప్పతనాన్ని మరోసారి తెలుసుకుంటుందని సన్నీ డియోల్ ధీమా వ్యక్తం చేశారు.

## పెళ్లి పీటలెక్కిన టాలీవుడ్ హీరో..



ఇటీవల టాలీవుడ్ ప్రముఖులు ఒక్కొక్కరుగా వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 'కేరింత' ఫేమ్ యంగ్ హీరో విశ్వంత్ తన జీవితంలోని కొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టాడు. బ్యాచిలర్ లైఫ్‌కు గుడ్‌బై చెబుతూ, ఆయన భావన అనే యువతితో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. తన పెళ్లికి సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఈ క్యూట్ కపుల్‌కి నెటిజన్స్‌తో పాటు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. అయితే 2024 అక్టోబర్‌లో ఈ జంట నిశ్చితార్థం జరుపుకున్నట్టు తెలుస్తుంది. అప్పట్లో భావనతో దిగిన పలు ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. అనే క్యాప్షన్‌తో ఆనందాన్ని పంచుకున్నాడు. అయితే అప్పట్లో అతను నిశ్చితార్థం ఫొటోలు పంచుకున్నాడా, లేకుంటే పెళ్లి ఫొటోలు షేర్ చేశాడా అనేది ఎవరికి అర్థం కాలేదు. అయితే తాజాగా మాత్రం ఎలాంటి ప్రకటన లేకుండా సింపుల్‌గా మూడు ముళ్ల బంధంతో ఒక్కటయ్యారు ఈ జంట. ప్రస్తుతం వారి వెడ్డింగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని సామర్లకోట కు చెందిన విశ్వంత్, కోయంబత్తూరులో ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన సమయంలో, దిల్ రాజు బ్యానర్‌లో తెరకెక్కిన 'కేరింత' సినిమాలో నటించే అవకాశం వచ్చింది. అప్పుడే సినిమా పట్ల ఆసక్తితో ఇంజినీరింగ్ మధ్యలోనే వదిలేసి ఇండస్ట్రీలో అడుగుపెట్టాడు. 'కేరింత' సినిమా మంచి హిట్ కావడంతో విశ్వంత్‌కి పాజిటివ్ రెస్పాన్స్, వరుసగా అవకాశాలు వచ్చాయి. హీరోగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు సినిమాల్లో నటించి తన స్థాయిని నిరూపించుకు న్నాడు. జెర్సీ, ఓ పిట్ట కథ, బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్, కథ వెనక కథ, తోలుబొమ్మలాట, ఆ అమ్మాయి గురించి మీకు చెబుతా, మ్యాచ్ ఫిక్సింగ్, హైడ్ అండ్ సీక్ వంటి చిత్రాలలో నటించాడు. రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌లో కూడా ముఖ్య పాత్ర పోషించాడు. అయితే విశ్వంత్ నూతన జీవితం సంతోషంగా సాగాలని, సినిమాల్లో మరింత విజయం సాధించాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## బెంగాల్ ఫైల్స్ ట్రైలర్ విడుదల

ది కశ్మీర్ ఫైల్స్', 'ది తాష్కెంట్ ఫైల్స్' వంటి వివాదాస్పద చిత్రాలతో గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ది బెంగాల్ ఫైల్స్. ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకంపై అభిషేక్ అగర్వాల్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది. అభిషేక్ అగర్వాల్, పల్లవి జోషి సహనిర్మాతలుగా వ్యవహరించిన ఈ చిత్రంలో మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్, పల్లవి జోషి, గోవింద్ నామ్‌దేవ్ వంటి ప్రముఖ నటు–లు కీలక పాత్రల్లో నటించారు.




Edited, Published & Owned by KACHAM SATYANARAYANA. Printed at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS, #3-63, THANEDHARPALLE, GHANPUR STATION MANDAL, THANEDHARPALLE, WARANGAL, TELANGANA - 506143. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | RNI No: TGTEL/25/A1676, Email: vishwambhara.daily@gmail.com